01 page 2_01 page 2.qxd 01-05-2026 PM 10:35 Page 1

కర్నూలు । నంద్యాల
వార్త
2 మే 2026 శనివారం పేజీలు 4

# లబ్ధిదారుల వద్దకే.. ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు

: మే నెలలో జిల్లాలో 2,35,260 మందికి రూ.103.90 కోట్ల పంపిణీ
: సంక్షేమ పథకాలతో ఆర్థికాభివృద్ధి సాధించాలని కలెక్టర్ సూచన



**కర్నూలు, మే 01, ప్రభాతవార్త :** జిల్లాలో అర్హులైన లబ్ధిదారుల ముంగిటకే వెళ్లి ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను పంపిణీ చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి తెలిపారు. మే మాసానికి సంబంధించి జిల్లావ్యాప్తంగా 2 లక్షల 35 వేల 260 మంది లబ్ధిదారులకు మొత్తం రూ.103.90 కోట్ల పెన్షన్లు పంపిణీ జరుగుతున్నట్లు వెల్లడించారు. శుక్రవారం స్థానిక లేబర్ కాలనీలో నిర్వహించిన పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో కలెక్టర్ స్వయంగా లబ్ధిదారులకు పెన్షన్లు అందజేశారు. ఎద్దుల లక్ష్మమ్మ, సిరివెళ్ల సుబ్బమ్మ, అయ్య పోగు మాదన్నలకు వృద్ధాప్య పెన్షన్, కృష్ణకు వైకల్య పెన్షన్, చింతలపల్లి పరమేశ్వరి, గొల్ల లక్ష్మిలకు వితంతువు పెన్షన్లు అందించారు. ఈ సందర్భంగా లబ్ధిదారుల యోగక్షేమాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. వృద్ధులు, వికలాంగులతో మాట్లాడి కుటుంబ సభ్యులు ఎలా చూసుకుంటున్నారో, ఏవైనా సమస్యలు ఉన్నాయో తెలుసుకున్నారు. ప్రతి నెలా పెన్షన్ సమయానికి అందుతోందా అని విచారించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా ముందుకు సాగాలని లబ్ధిదారులకు సూచించారు. కార్యక్రమంలో డీఆర్డీఏ పీడీ రమణారెడ్డి, కర్నూలు మున్సిపల్ కమిషనర్ ఓబులేసు, ఆర్డీఓ సందీప్ కుమార్, కల్లూరు తహసీల్దార్ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం : మంత్రి

- ఇంటింటికి చేరుతున్న ఎన్టీఆర్ భరోసా పింఛన్లు
- 2.11 లక్షల మందికి పింఛన్లు పంపిణి
- 4500 మంది సిబ్బందితో ఇంటింటికి పెన్షన్లు
- జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి గణియా



**నంద్యాల,మే 1,ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమాన్ని అత్యంత ప్రాధాన్యంగా తీసుకుని ప్రతి నెల ఒకటవ తేదీన పెన్షన్లను అందించే విధంగా కట్టుబడి పనిచేస్తోందని రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమశాఖ మంత్రి ఎన్.ఎం.డి.ఫరూక్ అన్నారు. శుక్రవారం నంద్యాల పట్టణంలోని 39వ వార్డు పరిధిలో అంజుమన్ స్ట్రీట్, రోజాకుంట ప్రాంతంలో ఎన్టీఆర్ భరోసా పథకం కింద లబ్ధిదారులకు పెన్షన్లను పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి గణియా, నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు బైరెడ్డి శబరి పాల్గొన్నారు. ఈ సంధర్భంగా మంత్రి మాట్లాడుతు ప్రజల సమగ్ర అభివృద్ధి సంక్షేమమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. సమాజంలోని ప్రతి వర్గానికి సంక్షేమ ఫలాలు చేరేలా ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ముఖ్యంగా వృద్దులు, వికలాంగులు, వితంతువులు వంటి అర్హులైన లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా గౌరవప్రదంగా పెన్షన్లు అందేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. దేశంలో ఎక్కడ లేని విధంగా ఇంటింటికి వెళ్లి పింఛన్లు అందజేయడం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రత్యేకతగా నిలిచిందని, ఈ విధానం వల్ల లబ్ధిదారులు కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా వారి వద్దకే సేవలు చేరుతున్నాయని మంత్రి తెలిపారు. ప్రజల సంక్షేమం కోసం పారదర్శకంగా , సమర్థవంతంగా అమలు అమలు చేస్తున్న ఈ కార్యక్రమం దేశానికే ఆదర్శంగా నిలుస్తుందన్నారు. జిల్లా కలెక్టర్ రాజకుమారి మాట్లాడుతు జిల్లా వ్యాప్తంగా మొత్తం 2,11,468 మంది లబ్ధిదారులకు సుమారు 92 కోట్లు ప్రభుత్వం విడుదల చేసిందన్నారు. ప్రతి నెల 1వ తేదీన ఉదయం ఆరు గంటల నుంచే పంపిణి ప్రక్రియ ప్రారంభమై మధ్యాహ్నం సమయానికి 97 శాతం పూర్తి అవుతుందన్నారు. ఎవరైన లబ్ధిదారులు సమయానికి అందుబాటులో లేక పోతే ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు 1,2,3, తేదీల్లో కూడా పెన్షన్లు ఇవ్వడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. జిల్లా సుమారు 4500 మంది సిబ్బందితో లబ్ధిదారులకు ఇంటికి వెళ్ళి పించన్లు అందజేస్తున్నారని కలెక్టర్ తెలిపారు. ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమనిఎన్ని అర్థిక ఇబ్బందులు ఉన్న ప్రతి నెల 1వ తేదీన పించన్లు ఇవ్వాలన్న లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు బైరెడ్డి శబరి అన్నారు.

# ఎర్రజెండా.. రెపరెపలు..!



: ఘనంగా మే డే వేడుకలు
: 140వ మేడే సందర్భంగా వాడవాడల్లో జెండా ఆవిష్కరణలు
: కార్మిక చట్టాల పరిరక్షణకు పిలుపు
: కార్మిక వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై విమర్శలు

**కర్నూలు, మే 01, ప్రభాతవార్త :** 140వ అంతర్జాతీయ కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకుని సిఐటియు ఓల్డ్ సిటీ కమిటీ ఆధ్వర్యంలో నగరంలోని పలు ప్రాంతాల్లో విస్తృతంగా మేడే కార్యక్రమాలు నిర్వహించారు. నిర్మలమ్మ, రాజశేఖర్, విజయ్, అబ్దుల్ దేశాయ్, షరీఫ్, మైమూద్, కుమార్ తదితరుల నాయకత్వంలో ఐదు బృందాలుగా ఏర్పడి పీఎన్ఎం కళాకారుల పాటల మధ్య హమాలీలు, ఆటో కార్మికులు, చిన్న వ్యాపారులు, లైట్ మోటార్స్ సిబ్బంది, అంబులెన్స్ ఉద్యోగులు, జీజీహెచ్ స్వీపర్లు, సెక్యూరిటీ సిబ్బంది పాల్గొన్న ప్రాంతాల్లో 60 సిఐటియు జెండాలు, 10 సిపిఎం జెండాలను ఆవిష్కరించారు. సుర్జిత్ భవన్ ముందు సిపిఎం సీనియర్ నాయకుడు కె.వి. సుబ్బయ్య పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం సిపిఎం జిల్లా ప్రధాన కార్యదర్శి గౌస్ దేశాయ్ మాట్లాడుతూ, 1886లో అమెరికాలోని చికాగో నగరంలో ఎనిమిది గంటల పనిదినం, కనీస వేతనం, పని భద్రత కోసం కార్మికులు చేసిన చారిత్రాత్మక పోరాటాల ఫలితంగానే ప్రపంచ కార్మిక హక్కులకు పునాది పడిందని గుర్తు చేశారు. అమరవీరుల త్యాగస్ఫూర్తితోనే మే 1ను ప్రపంచ కార్మిక దినోత్సవంగా జరుపుకుంటున్నామని పేర్కొన్నారు. స్వాతంత్రం అనంతరం రాజ్యాంగ పరిరక్షణతో కార్మిక హక్కులు అమలులోకి వచ్చినప్పటికీ, ప్రపంచీకరణ, సరళీకరణ విధానాల తర్వాత కార్మిక హక్కులు క్రమంగా బలహీనపడ్డాయని విమర్శించారు. ప్రభుత్వ రంగ సంస్థలు, బ్యాంకింగ్, టెలికాం, రైల్వే, ఎయిర్‌లైన్స్, ఎల్ఐసీ వంటి సంస్థలను ప్రైవేటీకరణ పేరుతో కార్పొరేట్లకు అప్పగిస్తున్నారని ఆరోపించారు. 29 కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్లను తీసుకురావడం ద్వారా కార్మికుల భద్రత, సంక్షేమం, హక్కులు దెబ్బతిన్నాయని పేర్కొన్నారు. భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డు బలహీనపరచబడిందని, అసంఘటిత రంగ కార్మికులు, హమాలీలకు సరైన సంక్షేమ వ్యవస్థ లేదని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రస్తుతం అనేక రంగాల్లో ఎనిమిది గంటల పనిదినం స్థానంలో 12 గంటల పని భారం పెరిగిందని, ముఖ్యంగా మహిళా కార్మికులు, కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు తీవ్ర ఒత్తిడికి గురవుతున్నారని తెలిపారు. మత, కుల విభజనలతో ప్రజల అసలు సమస్యలను పక్కదారి పట్టిస్తున్నారని విమర్శించారు. అమరవీరుల స్ఫూర్తితో సాధించుకున్న కార్మిక చట్టాలను తిరిగి తెచ్చుకునే వరకు పోరాటం కొనసాగుతుందని, కార్మికులు, పేద ప్రజలకు అనుకూల విధానాలు అమలు చేయాలని, లేకపోతే ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాంబాబు, బజారన్న, ఈశ్వర్, షేక్షావలి, రాజు, నగేష్, సుజాత, శ్రీనివాసులు, బాలతిమ్మయ్య, గణేష్, మురళి, కళ్యాణ్ కుమార్, మహేష్, ప్రసాద్, మాసూమ్, విశ్వం, ఫైరోజ్, నూర్, గౌస్ బాషా, విజయమ్మ, రవి, మధు, కిట్టు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.



# పింఛన్లు పంపిణీ చేసిన ఎంపీ బస్తిపాటి నాగరాజు



**కర్నూలు మే 01 ప్రభాతవార్త ప్రతినిధి :** వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, చేనేత కార్మికులకు కూటమి ప్రభుత్వం ఆర్థిక భరోసా కల్పిస్తోందని ఎంపీ బస్తిపాటి నాగరాజు అన్నారు... కర్నూలు రూరల్ మండలంలోని పంచలింగాల గ్రామంలో ఎన్.టి.ఆర్ భరోసా పింఛన్లను ఆయన లబ్ధిదారులుకు అందజేశారు.. ఈ సందర్భంగా పింఛన్ డబ్బులు ఎంత వస్తున్నాయి, ప్రతి నెల పింఛన్లు అందుతున్నాయా, ఎవరు ఇస్తున్నారో తెలుసా అంటూ లబ్ధిదారులతో ఎంపీ ఆప్యాయంగా మాట్లాడారు..అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం సంక్షేమ పాలన అందిస్తుందని తెలిపారు.. ఈ కార్యక్రమంలో గ్రామ టీడీపీ నాయకులు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు...

# పింఛన్‌దారులకు భరోసా..

- అర్హులైన ప్రతిఒక్కరికి పింఛన్లు అందించేలా చర్యలు
- టీడీపీ జిల్లా అధ్యక్షురాలు గుడిసె కృష్ణమ్మ



**ఆదోనిటౌన్, మే01, ప్రభాతవార్త;** పింఛన్‌దారులకు భరోసా.. ఎన్టీఆర్ భరోసా పింఛన్లు అని, అర్హులైన ప్రతిఒక్కరికి పింఛన్లు అందించేలా చర్యలు తీసుకుంటామని టీడీపీ జిల్లా అధ్యక్షురాలు గుడిసె కృష్ణమ్మ, టీడీపీ సీనియర్ నాయకులు ఉమాపతినాయుడు పేర్కొన్నారు. శుక్రవారం ఆదోని పట్టణంలో పింఛన్‌ల పంపిణీ కార్యక్రమంలో వారు పాల్గొని పింఛన్‌దారులకు పింఛన్లు అందించారు. ఈ సందర్భంగా టీడీపీ జిల్లా అధ్యక్షురాలు గుడిసె కృష్ణమ్మ మాట్లాడుతూ పింఛన్ల పెంపు సీఎం చంద్రబాబునాయుడితోనే సాధ్యమయ్యిందన్నారు. అర్హులైన ప్రతిఒక్కరికీ ఇంటింటికి వచ్చి ప్రతినెలా పింఛన్లను అందించడం జరుగుతుందన్నారు. త్వరలోనే కొత్త పింఛన్ల దరఖాస్తు ప్రక్రియ ప్రారంభమయ్యిందని, అర్హులైనవారికి అవకాశం కల్పించేలా ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. ప్రజలకు ఏవైనా సమస్యలు ఉంటే నేరుగా తమదృష్టికి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పార్లమెంట్ ఉపాధ్యక్షులు కల్లుపోతుల రంగన్న, రంగస్వామి, టీడీపీ పట్టణాధ్యక్షుడు తిమ్మప్ప, బాబునాయుడు, రంగన్న, మాజీ కౌన్సిలర్ జయరాం, నరసింములు, బాబురావు, భరత్, చంద్ర, అబ్దుల్, అంజి, వార్డు నాయకులు పాల్గొన్నారు.

# అక్రమ అమ్మకాలు నిలిపివేత.

: పత్తి విత్తనాలు విలువ రూ 25,35142లక్షలు



2లో

**ఎమ్మిగనూరు మే 01ప్రభాతవార్త:** ఎమ్మిగనూరు పట్టణలోని సాయిరాం సీడ్స్ అండ్ పెస్టిసైడ్ నందు 2842 పత్తి విత్తన ప్యాకెట్లు సిజ్ చేశారు. అగ్రికల్చర్ కమిషనరేట్ నుండి స్క్వాడ్ సహాయ వ్యవసాయ సంచాలకులు ప్రవీణ్ , వ్యవసాయ అధికారి మోహన్ ఎమ్మిగనూరు

# బెట్టింగ్ జోరు.. యువత బేజారు..!

- వ్యసనంగా మారిన ఐపీఎల్ బెట్టింగ్ ..
- ఈజీ మనీ కోసం యువకులు ఆరాటం.
- పందెం కోసం అప్పులు. బంగారం. బైకులు తాకట్టు.
- చివరకు ప్రాణాలు మీదకు తెచ్చుకుంటున్న వైనం..



**ఆలూరు ,మే 01 ప్రభాతవార్త :** ఆలూరు మండలం పరిధిలో క్రికెట్ ప్రేమికు లకు వినోదాన్ని అందించే ఐపీఎల్ (ఇండియన్ ప్రీమియర్ లీగ్) తో యువత పెడదావా పడుతుంది . క్రికెట్ బెట్టింగ్లు జేబులను గుల్ల చేసుకుంటున్నారు. ఈజీగా మని సంపాదన ధ్యేయంగా బెట్టింగులకు అడుగులు వేస్తుంది. ఏట మార్చి ఏప్రిల్ మే లో జరిగే ఐపీఎల్ తో ఎందరో యువకులు రోడ్డున పడి ప్రాణాలు కోల్పోతున్నారు. క్రికెట్ ను క్రీడలా చూడాల్సిన విద్యార్థులు యువత దీన్ని వ్యసనంగా మార్చుకుంటున్నారు. మ్యాచ్ జరిగే సమయంలో యువత చేతులు డబ్బు లేకపోతే తల్లిదండ్రులు ప్రేమతో ఇచ్చిన ద్విచక్ర వాహనాలు సెల్ ఫోన్లు బంగారు గొలుసు తాకట్టు పెట్టి బెట్టింగులు కాపుతున్నారు. ఎన్నో ఆశలతో కొన్ని జట్లపై పెట్టింకు దిగుతూ యువత చేతులు కాల్చుకుంటున్నారు. కాగా ఈ వారం అంతా ఆన్లైన్లోనే సాగుతున్నంతో విషయం బయటకు పోవడం లేదు. ముఖ్యంగా ఈ వ్యవహారాన్ని అడ్డుకుందామని పోలీసులు ప్రయత్నించిన చిన్న సాక్ష్యం కూడా దొరకడం లేదని చెప్పుకోవచ్చు వాట్సాప్ లో షేరింగ్ ఆన్లైన్లో మనీ ట్రాన్స్ఫర్ టాస్ దగ్గర్నుంచి బాల్ రన్ వికెట్ల ఒకదానికి ఒకటి ఒక రేటు ఇక సిక్స్ లు ఫోర్ లకు వేళల్లోనే ఆన్లైన్లో అడ్డాగా సాగుతున్న క్రికెట్ మాఫియా బెట్టింగ్ దందా నేషనల్ ఇంటర్నేషనల్ క్రికెట్ మ్యాచ్లు జరిగే సమయంలో జోరుగా బెట్టింగ్లు చేసే ఈ ముఠాలు ఐపీఎల్ సీజన్లో మరింత స్పీడ్ పెంచాయి ఇప్పటికే ఆలూరు మండలంలో హోటల్స్ టీ స్టాల్స్ కాళీ ప్రదేశాల్లో ఐపీఎల్ బెట్టింగ్ జరుగుతున్నట్లు సమాచారం తెలుసుకొని పోలీసులు నిగా ఉంచినట్లు సమాచారం..రేటింగ్స్ ఆధారంగా బెట్టింగ్? మ్యాచ్లో పాల్గొంటున్న జట్లకు రేటింగ్స్ ను బలాబలాలను బుక్కీలు ఇస్తున్నారు బలంగా ఉన్న జట్లకు తక్కువ రేటింగ్ బలహీన జట్టుకు ఎక్కువ రేటింగ్ ఇస్తూ యువత జీవితాలతో ఆడుకుంటున్నారు ఉదాహరణకు బంగ్లాదేశ్ ఆస్ట్రేలియా జెట్లు ఆడుతున్నప్పుడు బంగ్లాదేశ్ జట్టుకు 200 రేటింగ్ ఆస్ట్రేలియా జెట్లకు కేవలం 40 రూపాయలు రేటింగ్స్ బెట్టింగ్ కాస్తారు ఆస్ట్రేలియా గెలిస్తే 40000 మాత్రమే వస్తాయి ఓడిపోతే మాత్రం లక్షపో తుంది ఇలా ఆయా జట్లు బలబలా ఆధా రంగా బుకింగ్..వ్యవహారమంతా ఆన్లైన్లోనే... బెట్టింగ్ దందా అంతా ఆన్లైన్లోనే సాగుతుంది ఈ వివాహం ఇప్పుడు వాట్సప్ హైక్ మెసెంజర్ టెలిగ్రామ్ లను ఆధారంగా చేసుకుని నడుస్తుంది మ్యాచ్ ప్రారంభంకి ముందే ఆయా జట్లు బలబలాలపై బుక్కిలో రేటింగ్స్ ను ఇస్తారు ఈ రేటింగ్స్ పై బెట్టింగ్ కాసేందుకు బుక్కిలకు సంబంధించిన ఏజెంట్లు యువతకు విషయాన్ని చేరవేస్తారు. దీంతో చేతులు చిల్లిగవ్వ లేకపోయినా అప్పుగాను వస్తువులు తాకట్టు పెట్టు డబ్బును బెట్టింగ్లో పెడుతున్నారు. ఈ వారం అంతా ఆన్లైన్లో నడుస్తుంది ముఖ్యంగా గూగుల్ పే ఫోన్ పే పేటియం తదితరల వ్యాపారం నుంచి నగదు ట్రాన్స్ఫర్ చేస్తున్నారు..

# వార్త ఆగదు ..నిజం దాగదు..!

: వార్త ఎఫెక్ట్... ఒంటరి మహిళలకు పెన్షన్ పంపిణీ చేసిన అధికార ( నాయక ) యంత్రాంగం..!
: వార్త పత్రికకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన బాధితురాలు వడ్డెమాన్ తాయమ్మ ..



**ఆదోని, మే 01, ప్రభాతవార్త ప్రతినిధి** వార్త ఆగదు ..నిజం దాగదనీ ఎప్పటికప్పుడు సరికొత్త సంచలనాల కథనాలను ప్రచురిస్తూ ,రెండు నెలలుగా పెన్షన్ తీసుకొని ( ఇవ్వని ) మహిళకు ఒక్క వార్త ద్వారా అధికార ( నాయక ) యంత్రాంగాన్ని కదిలించి తన పూరి గుడిసెలోనే పెన్షన్ పంపిణీ చేయించిన వార్త (జాతీయ తెలుగు దిన పత్రిక ).వార్త పత్రికకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన పెన్షనర్ వడ్డెమాన్ తాయమ్మ . వార్త ప్రజా పక్షమని అభినందించిన జిల్లా అధ్యక్షులు కృష్ణమ్మ ,తెదేపా సీనియర్ నాయకులు ఉమాపతి నాయుడు. వివరాల్లోకి వెళితే ? ఈ నెల 27 వ తారీకున వార్త పత్రికలో వచ్చిన( పెన్షన్,టెన్షన్ ,పరేషాన్) అనే శీర్షికకు జిల్లా కలెక్టర్ కార్యాలయం ,తెదేపా జిల్లా అధ్యక్షులు,ఆదోని ,ఆలూరు తెదేపా ఇంచార్జిలు స్పందించి విషయం తెలుసుకుని తక్షణమే మూడు రోజుల్లో పెన్షనర్ సమస్యను తీర్చడానికి ముందుకువచ్చారు. ఈ సందర్భంగా శుక్రవారం ఉదయం 8 గంటలకే ఆదోని పట్టణంలో మూడవ వార్డు దండుగేరికి ఆలూరు ఎంపిడిఓ మద్దిలేటి స్వామి , ఆలూరు మండల డిప్యూటీ ఎంపిడిఓ,గ్రామ వార్డు సచివాలయ ప్రత్యేక అధికారిని సునీత ,కర్నూలు జిల్లా అధ్యక్షులు గుడిసె కృష్ణమ్మ ,ఆదోని నియోజకవర్గ ఇంచార్జి మీనాక్షి నాయుడు సోదరులు సీనియర్ నాయకులు ఉమాపతి నాయుడు , రంగస్వామి నాయుడు వడ్డెమాన్ తాయమ్మ పూరి గుడిసెకు చేరుకుని రెండు నెలల పెన్షన్ అందజేశారు . అనంతరం అక్కడే తాయమ్మ తో స్వీయ ప్రకటన లిఖిత పూర్వంగా తీసుకుని నాలుగు రోజుల్లో పెన్షన్ యధాస్థానానికి బదిలీ చేస్తామని హామీ ఇచ్చారు . ఈ కార్యక్రమంలో ముసనపల్లి పంచాయతీ సెక్రటరీ ,వెల్ఫేర్ సెక్రటరీ ,ఆదోని అర్బన్ వెల్ఫేర్ సెక్రటరీ లింగన్న , తెదేపా సీనియర్ నాయకులు కృష్ణ రెడ్డి ,వార్డు ఇన్చార్జి జయరాం తెదేపా నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బనగానపల్లెలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ

- లబ్ధిదారుల ఇంటి వద్దకే మంత్రి జనార్ధన్ రెడ్డి



**బనగానపల్లె, మే 1 ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణంలోని ఈద్గా నగర్ ప్రాంతంలో చైతన్య స్కూల్ సమీపంలోశుక్రవారం నిర్వహించిన ఎన్టీఆర్ భరోసా-సామాజిక భద్రతా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో రోడ్ల భవనాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి పాల్గొన్నారు. ఉదయం ఈద్గా నగర్‌లో లబ్ధిదారుల ఇళ్లకు స్వయంగా వెళ్లిన మంత్రి, వారి యోగక్షేమాలు తెలుసుకుని అవ్వాతాతలకు ఇంటి వద్దే పింఛన్లు అందజేశారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలతో మట్లాడిన మంత్రి, ప్రాంతీయ సమస్యలు, మౌలిక సదుపాయాలు, ప్రభుత్వ పనితీరు వంటి అంశాలపై నేరుగా వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా రాష్ట్రంలో పింఛన్ లబ్ధిదారులకు విస్తృతంగా సంక్షేమ ఫలాలు అందిస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానిదేనని మంత్రి పేర్కొన్నారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ప్రజల ఆకాంక్షల మేరకు 'సూపర్ సిక్స్' పథకాలను విజయవంతంగా అమలు చేస్తున్నామని తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీ మేరకు అధికారంలోకి వచ్చిన వెంటనే పింఛన్‌ను రూ.3,000 నుండి రూ.4,000కు పెంచినట్లు మంత్రి గుర్తుచేశారు. ప్రతి నెల ఒకటవ తేదీనే లబ్ధిదారులకు పింఛన్లు అందజేస్తున్నామని, రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 63 లక్షల మందికి పైగా లబ్ధిదారులకు ప్రతి నెల రూ.2,725 కోట్లు చెల్లిస్తున్నామని తెలిపారు. అవ్వాతాతల సౌకర్యార్థం ఒకేసారి మూడు నెలల పింఛన్ తీసుకునే అవకాశం కల్పించడం కూడా కూటమి ప్రభుత్వ ప్రత్యేకత అని పేర్కొన్నారు. స్పౌజ్ పింఛన్లు కూడా ఒక నెలలోపే మంజూరు చేస్తున్నామని మంత్రి తెలిపారు.

# అనధికారిక నివాసాల తొలగింపుకు చర్యలు

- శ్రీశైలం జలవనరుల శాఖ క్వార్టర్స్ ఆక్రమణలపై కలెక్టర్ సమీక్ష



**నంద్యాల,మే 1,ప్రభాతవార్త:** శ్రీశైలం ప్రాంతంలోని జలవనరుల శాఖకు చెందిన క్వార్టర్స్ మరియు ఖాళీ స్థలంలో ఉన్న అనధికారిక అక్రమణలపై చట్టపరంగా తొలగించేందుకు తక్షణ చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి గణియా సంభంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ చాంబర్‌లో శ్రీశైలం జలవనరులశాఖ క్వార్టర్స్‌తో ఖాళీ స్థలాలపై సంభంధిత అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. కలెక్టర్ మాట్లాడుతు హైకోర్టు ఉత్తర్వుల మేరకు అనధికారికంగా నివాసం ఉంటున్న వారిని చట్టపరమైన విధానంలో పారదర్శకంగా తొలగించే ప్రక్రియను వేగవంతం చేయాలని స్పష్టమైన దిశానిర్దేశాలు ఇచ్చారు. అదే విధంగా అక్రమణలపై పూర్తిస్థాయి సర్వే నిర్వహించి ఖచ్చితమైన వివరాలను సిద్ధం చేయాలని సంభంధజత శాఖల మధ్య సమన్వయంతో చర్యలు తీసుకోవాలని ఆమె సూచించారు. ప్రభుత్వ భూములు మరియు క్వార్టర్స్‌ను ఆక్రమణల నుండి విముక్తి చేయడం ద్వారా వాటిని అసలు ప్రయోజనాలకు వినియోగించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఈ సమావేశానికి డిఆర్వో రామునాయక్, ఆత్మకూరు ఆర్డీవో వెంకటశివ, శ్రీశైలం డ్యాం ఎస్ఈ బాలచంద్రారెడ్డి, ల్యాండ్ సర్వే ఏడి శ్రీరామ్, శ్రీశైలం తహసిల్దార్ కె.వి.శ్రీనువాసులు, తదితర సంభంధజత అధికారులు పాల్గొన్నారు.

## ఆహ్లాదకరం..

# ఆంజినేయస్వామి.. రథోత్సవం..!

- రమణీయం..రసదాయకం జయజయ నాదం..
- భారీగా తరలి వచ్చిన భక్తులు, నూతన వధూవరులు..



2లో

**కోసిగి, మే 1, ప్రభాతవార్త** కోసిగి మండల ప్రజలకు ఇలవేల్పు అయిన శ్రీ కోసిగయ్య(ఆంజినేయ స్వామి) రథోత్సవం శుక్రవారం సాయంత్రం అత్యంత వైభవంగా రమణీయంగా జరిగింది. వంశ పరంపర సాంప్రదాయమైన దొర వంశీకులు శ్రీనివాసులదొర, మురళీకృష్ణంరాజు దొర, బసవరాజుదొరలు, అలాగే దేవాలయ నిర్వహణాధికారి సాయికుమార్ ఆధ్వర్యంలో రథోత్సవ కార్యక్రమాలు నిర్వహించారు.. కాగా ఉదయం నుండే స్వామి వారికి స్థానిక ఆంజినేయం(కోసిగయ్య)స్వామి దేవాలయం నందు అర్చకులు పూర్ణహుతి, ధ్వజారోహణ, ద్వాదశ ఆరాధన నిర్వహించి సాయంత్రం కోసిగయ్య దేవాలయం నుండి ప్రత్యేక పల్లకిలో స్వామివారిని తీసుకుని వచ్చి రథానికి దొర వంశీకుల కుటుంబం నుంచి..

# కార్మికుల హక్కులకై తిరుగుబాటు తప్పదు..



**ఆలూరు, మే 1, ప్రభాతవార్త :** కార్మిక హక్కులను కాలరాస్తున్న కేంద్ర ప్రభుత్వం పై తిరుగుబాటు తప్పదని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కెపి.నారాయణ స్వామి అన్నారు. శుక్రవారం కార్మిక దినోత్సవం మే డే సందర్భంగా సిఐటియు ఆధ్వర్యంలో వివిధ రంగాల కార్మికులతో కలసి డప్పులతో ప్రదర్శన నిర్వహిస్తు మార్కెట్ యార్డ్ గోడౌన్ హమాలి,ఆర్ డబ్ల్యూ ఎస్ నందు,పాత బస్టాండ్ ఆటో యూనియన్,గోవర్ధన్ టాకీస్ బజారి హమాలీ,విద్యుత్ సబ్ స్టేషన్ నందు యుఈఈయు, యుఈసిడబ్ల్యూయు,సిఐటియు కార్యాలయం నందు కార్మికుల ఆధ్వర్యంలో నాయకులు కె పి.నారాయణ స్వామి, లక్ష్మీపతి, శీనప్ప, ఈరన్న, సోమ శేఖర్, షేకున్ భి జెండా ఎగురా వేశారు. సిఐటియు నాయకులు కె పి.నారాయణ స్వామి,షాకీర్ మాట్లాడుతూ కార్మికులను బానిస సంకెళ్ల నుండి కాపాడెందుకు 1886లో మే ఒకటిన అమెరికాలోని చికాగో నగరంలో 8గంటల పని విధానం, ఇతర హక్కులకై జరిగిన పోరాటంలో రక్తం చిందించి ప్రాణాలర్పించి కార్మికుల హక్కులను కాపాడుకున్న సందర్బంగా మే డే పండుగను ప్రపంచం కార్మికుల దినోత్సవంగా జరుపుకుంటున్నట్లు తెలిపారు. దేశంలో కేంద్ర బిజెపి పాలనలో కార్మిక హక్కులను కాలరాస్తూ 8 గంటల పని దినాని 10 నుండి 12గంటలకు పెంచుతు నాలుగు లేబర్ కోడ్ లుగా సవరణ చేసి మరో మారు బానిసలుగా చేయబో తుందన్నారు. కార్మిక, కర్షక, కాంట్రాక్టు ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు కనీసవేతనాలు ఇవ్వకుండా రైతంగా నికి గిట్టుబాటు ధర కల్పించకుండా ప్రయివేట్ కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేస్తూ రాజకీయ పబ్బం గడుపుతుందన్నారు. కావున కార్మిక రంగం హక్కులకై మరో మారు తిరుబాటు తప్పదని హెచ్చరిస్తూ కార్మికుల ఐక్యత తో హక్కులను సాధించుకోందామని కోరారు. నాయకులు ఈరన్న, శేఖర్, మైన, విఠల్, నాగరాజు, వీరేష్,గోవర్ధన్ షేకున్ భి,సద్దాం, ఈరన్న,మాబు, రంగమ్మ,గోడౌన్ హమాలి, ఆర్ డబ్ల్యూ ఎస్,ఆటో,బజారి హమాలి, విద్యుత్, గ్రామ పంచాయితీ, మధ్యాహ్నం భోజనం, స్కవేంజర్స్ కార్మికులు పాల్గొన్నారు.

## విద్యార్తిని అవంతి మృతి పట్ల ఎమ్మెల్యే కేఈ ధిగ్భ్రాంతి

**పత్తికొండ,మే 1,ప్రభాతవార్త:** పత్తికొండ మండలం కనకదిన్నె గ్రామంలో పదవ తరగతి పరీక్షల్లో ఫేల్ కావడంతో తీవ్ర మనస్థాపానికి గురై హరిజన అవంతి ఆత్మహత్యకు పాల్పడడం పట్ల నియోజకవర్గం ఎమ్మెల్యే కేఈ శ్యామ్‌కుమార్ తీవ్ర ధిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు పరీక్షల్లో ఫెయిల్ అవ్వడం జీవితంలో ఓటమికాదదు, ఇది కేవల ఒక దశ మాత్రమే. విద్యార్థులు ఎలాంటి పరిస్థితుల్లోనైనా ధైర్యంగా ఉండాలని, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పిల్లలకు అండగా నిలిచి వారికి మానసిక ధైర్యాన్ని ఇవ్వాలని సూచించారు. ఎమ్మెల్యే విద్యార్థిని మృతి పట్ల తన ప్రగాడ సానుబూతి తెలుపుతు వారి కుటుంబసభ్యులకు ధైర్యం చెప్పారు. ప్రభుత్వ పరంగా అవసరమైన సహాయం అంధిస్తామని తెలిపారు.

## శాయి హాస్టల్ కై క్రికెటర్ల నిరసన




**కర్నూలు స్పోర్ట్స్, మే 1, ప్రభాతవార్త :** స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా శాయి హాస్టల్లో ను యధావిధిగా కొనసాగించాలని కోరుతూ యువ క్రికెటర్లు కర్నూలు అవుట్డోర్ స్టేడియం ఎదుట శుక్రవారం ఆందోళన కార్యక్రమాన్ని నిర్వహించారు. సంఘాల జేఏసీ నాయకుడు నాగరత్నమయ్య హాజరై మాట్లాడారు. చిన్నచిన్న మరమ్మత్తులు కారణం చూపి తిరుపతికి స్పోర్ట్స్ హాస్టల్ ను తరలిస్తే ఊరుకోబోమని హెచ్చరించారు.కర్నూలు స్టేడియం లోనే హాస్టల్ కు అనువైన బిల్డింగ్ ఉందని సాయి అధికారులు పరిశీలించి అందులోకి హాస్టల్ మరణించాలని డిమాండ్ చేశారు.శాయి అధికారులు మొండి వైఖరిని వీడాలని లేకపోతే ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని అన్నారు.మే రెండవ వారం చలో బెంగళూరు సేవ్ కర్నూలు శాయి స్పోర్ట్స్ హాస్టల్ పేరుతో రీజినల్ సెంటర్ ను ముట్టడిస్తామని హెచ్చరించారు.

## 140వ మేడే దినోత్సవ వేడుకలు



**కర్నూలు అర్బన్, మే 1, ప్రభాతవార్త :** మేడే సందర్భంగా నంద్యాల జిల్లా వైఎస్ఆర్సీపీ అధ్యక్షుడు, పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రామభూపాల్ రెడ్డి ముజఫర్ నగర్‌లో ఉన్న ఏపీఎస్బిసిఎల్ లిక్కర్ గోదాంలో నిర్వహించిన జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. వైయస్సార్ టియుసి జిల్లా అధ్యక్షుడు కే. భీమేశ్వర రెడ్డి, శివ శంకర్ రెడ్డి ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. అనంతరం లక్ష్మీపురం పరిధిలో వైఎస్సార్ కార్మిక సంఘం ఆధ్వర్యంలో, భారత్ గ్యాస్ డ్రైవర్స్ హమాలీస్ యూనియన్ నిర్వహించిన మరో జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో కూడా పాల్గొని జెండా ఎగురవేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మే డే సందర్భంగా కార్మికుల కష్టం, శ్రమకు మన వందనం, వారి చెమటే దేశ ఆర్థిక అభివృద్ధికి బలమైన పునాది హక్కులు, గౌరవం ప్రతి కార్మికుడికి అందాలి శ్రమజీవుల ఐక్యతే సమాజానికి నిజమైన శక్తి అని తెలిపారు.ఈ కార్యక్రమాల్లో మాజీ కార్పొరేటర్ ఇప్పల నారాయణ రెడ్డి, అయ్యప్ప, పాలకొలను రమేష్ తదితర నాయకులతో పాటు ఏపీఎస్బిసిఎల్ హమాలీ యూనియన్ కార్మికులు, భారత్ గ్యాస్ డ్రైవర్లు పాల్గొన్నారు.

## ఉమ్మడి జిల్లా అథ్లెటిక్స్ ఎంపికపోటీలు



**కర్నూలు హాస్పిటల్, మే 1, ప్రభాతవార్త :**శుక్రవారం ఉదయం 9 గంటలకు స్థానిక బికాంప్ గ్రౌండ్స్ నందు ఉమ్మడి కర్నూలు మరియు నంద్యాల జిల్లాల అథ్లెటిక్స్ ఎంపిక పోటీలను నిర్వహించారు ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ఆరు విక్టర్ మరియు ముఖ్యఅతిథిగా హాజరైన డాక్టర్ శ్రీ హర్షవర్ధన్ పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి డాక్టర్ హర్షవర్ధన్ మాట్లాడుతూ కర్నూలు జిల్లాకు ఎక్కువ పథకాలు సాధించాలని క్రీడాకారులతో పేర్కొన్నారు అదేవిధంగా కర్నూలు బీకాంప్ గ్రౌండ్ స్థలాన్ని క్రీడలకు కేటాయించడానికి రెండవ స్టేడియం గా ఉపయోగించాలని టీజీ వెంకటేష్ మరియు మంత్రివర్యులు టీజీభరత్ భరత్ గుప్తాఅభ్యర్థించారు ఈ కార్యక్రమంలో దాదాపుగా వందమంది పురుష మహిళలు పాల్గొన్నారు ఇంకా ఈ కార్యక్రమంలో పీడీలు లక్ష్మయ్య బిల్లా శీను అథ్లెటిక్ కోచ్ కాశీ రావు జనార్ధన్ మల్లేష్ పాల్గొన్నారు.

## కార్మికుల హక్కుల కోసం పోరాట దినం - మే డే



**కర్నూలు హాస్పిటల్, మే 1, ప్రభాతవార్త :** కార్మికులు తమ హక్కుల కోసం రక్తం చిందించి సాధించిన గొప్ప రోజు"మే డే" అని టి ఎన్ టి యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అశోక్ కుమార్ తెలిపారు. నగరంలో టి ఎన్ టియుసి జిల్లా అధ్యక్షుడు వై. నరసింహులు ఆధ్వర్యంలో మేడే కార్యక్రమాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ రోజు ప్రపంచ కార్మికులకు స్పూర్తిగా నిలుస్తుందని అన్నారు. పారిశ్రామిక విప్లవం కాలంలో కార్మికులపై తీవ్రమైన దోపిడీ జరిగింది. రోజుకు 16-20 గంటలు పని చేయించడంతో పాటు కనీస సౌకర్యాలు లేకుండా బాధలు పెట్టడంతో కార్మికులు సంఘటితమై తమ హక్కుల కోసం పోరాటాలు ప్రారంభించారు. ట్రేడ్ యూనియన్లు ఏర్పడి న్యాయమైన వేతనాలు, పనిగంటల తగ్గింపు కోసం ఉద్యమాలు జరిగాయి. 1886 మే 1న అమెరికాలోని చికాగోలో 8 గంటల పని విధానం కోసం జరిగిన పోరాటంలో అనేక మంది కార్మికులు ప్రాణాలు అర్పించారు. వారి త్యాగాలను స్మరించుకుంటూ ప్రతి సంవత్సరం మే డే జరుపుకుంటున్నారు. ఈ సందర్భంగా అన్ని కార్మికులకు మే డే శుభాకాంక్షలు తెలిపారు.

## ప్రతిఒక్కరూ బుద్ధుడి అడుగుజాడల్లో నడవాలి



**హొళగుంద, మే 01, ప్రభాతవార్త;** ప్రతిఒక్కరూ బుద్ధుడి అడుగుజాడల్లో నడవాలని ప్రజా నాయకుడు చిన్నహ్యాట శేషగిరి పిలుపునిచ్చారు. మండలకేంద్రమైన హొళగుందలోని శ్రీ బాలాజీ పెట్రోలియం బంకు వద్ద శుక్రవారం గౌతమ బుద్ధుడు జయంతిని పురస్కరించు కుని ఘనంగా వేడుకలు నిర్వహించారు. వేడుకలను ప్రజా నాయకుడు చిన్నహ్యాట శేషగిరి ఆధ్వర్యంలో నిర్వహించారు. ముందుగా బుద్ధుడి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. బుద్ధిబోధనలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీహెచ్ నాగరాజు మాట్లాడుతూ బుద్ధుడి జీవితం, బుద్ధుడు సమాజానికి అహింస, కరుణ, సహనం, సమానత్వం వంటి విలువను వంటి విలువను అందించారన్నారు. ప్రతిఒక్కరూ బుద్ధుది అడుగుజాడల్లో నడవాలని పిలుపునిచ్చారు. దుర్గప్ప, మల్లికార్జున, సీనియర్ పాత్రికేయులు చలపతి, విరుపాక్షి, బుడగ జంగలాల లక్ష్మన్న, రంగన్న, వీరేష్, హనుమంతు, కాలప్ప, భాస్కర్, ఎర్రిస్వామి, కేశవ, చెన్నప్ప పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతిఒక్కరికి పింఛన్లు అందించేలా చర్యలు



**హొళగుంద, మే 1, ప్రభాతవార్త;** పింఛన్‌దారులకు భరోసా... ఎన్టీఆర్ భరోసా పింఛన్లు అని, అర్హులైన ప్రతిఒక్కరికి పింఛన్లు అందించేలా చర్యలు తీసుకుంటామని టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి ఈబీజీ గోవింద్‌గౌడ్ పేర్కొన్నారు. శుక్రవారం ఆలూరు టీడీపీ ఇన్‌చార్జి వైకుంఠం జ్యోతి ఆదేశాల మేరకు హొళగుందలో పింఛన్‌ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని పింఛన్‌దారులకు పింఛన్లు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పింఛన్ల పెంపు సీఎం చంద్రబాబునాయుడితోనే సాధ్యమయ్యిందన్నారు. అర్హులైన ప్రతిఒక్కరికీ ఇంటింటికి వచ్చి ప్రతినెలా పింఛన్లను అందించడం జరుగుతుందన్నారు. త్వరలోనే కొత్త పింఛన్ల దరఖాస్తు ప్రక్రియ ప్రారంభమయ్యిందని, అర్హులైనవారికి అవకాశం కల్పించేలా ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. ప్రజలకు ఏవైనా సమస్యలు ఉంటే నేరుగా తమదృష్టికి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్‌యార్డు వైస్ చైర్మన్ పంపాపతి, సీనియర్ నాయకులు యారిస్వామి, మంల మైనార్టీ అధ్యక్షులు ముల్లామోయిన్, టీడీపీ యువ నాయకులు సింధువాలం మాలిషాలి, అమాన్, మల్లయ్య, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## అక్రమ అమ్మకాలు నిలిపివేత.

(మొదటి పేజీ తరువాయి ) : మండలం సహాయ వ్యవసాయ సంచాలకులు ఖాద్రి, మండల వ్యవసాయ అధికారి శివశంకర్ విత్తన దుకాణంలో తనిఖీలు చేయడమైనది, ఎటువంటి ఆధారాలు లేకుండా రైతులకు అమ్ముతుండగా మొత్తం 2482 ప్యాకెట్లు ఈ విత్తనాల విలువ రూ 2535142/ మరియు బయో మందులు ఎటువంటి సర్టిఫికెట్ లేకుండా అమ్ముతున్నరనీ విలువ రూ 191000/ మరియు శ్రీ మైత్రి ఆగ్రో ఏజెన్సీస్ చంద్ర ట్రేడర్స్ నందు విత్తనాలను తనిఖీ చేయడమైన్నారు. విత్తనాలను బిజినెస్ చేసుకునే డీలర్లకు ముఖ్యంగా ఫారం సీ సర్టిఫికేట్, రైతులకు విక్రయించే అన్ని రకాల విత్తనాలుకు లైసెన్సులో ఇంక్లూడ్ అయి ఉండాలి మరియు గోడౌన్ లైసెన్సులో ఇంక్లూడ్ చేసుకొని మాత్రమే విత్తనాలను రైతులకు విక్రయించాలినీ , ఏమీ లేకుండా విక్రయిస్తే చీటింగ్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ నరసింహములు పాల్గొన్నారు.

## ఆహ్లాదకరం..ఆంజినేయస్వామి రథోత్సవం..

(మొదటి పేజీ తరువాయి ) : కుంభం తీసుకురావడంతో పాటు గుమ్మడి కాయ కొట్టడడం జరిగింది.. అనంతరం స్థానిక తేరు మైదానం నందు పుష్పయాగం, చక్రతీర్థం గావించి వేలాది మంది భక్తుల మధ్య రథాన్ని ముందుకు లాగారు. ఈ రథోత్సవంలో కొత్తగా పెళ్లి చేసుకున్న నూతన వధూ, వరులు జంటగా స్వామి వారి రథానికి భక్తి శ్రద్దలతో పూజిస్తే వచ్చే సంవత్సరంలోపు సంతానం కలుగుతుందని ఇక్కడి వారి విశ్వాసం. దీంతో కొత్తగా వివాహం చేసుకున్న నూతన జంటలు ఈ రథోత్సవంలో పాల్గొని పూజించారు. అంతేకాక వేలాది మంది భక్తు జనులు హాజరై స్వామి వారి రథాన్ని లాగడానికి పోటీ పడ్డారు. తేరు మైదానంలో ఇరువైపుల వ్యాపార సముదాయాలు నిర్మించడంతో ఈ ప్రాంతానికి కాస్తా శోభ సంతరించుకుంది..ఈరథోత్సవం చూడడానికి భక్తులు, ప్రజలు వ్యాపార సముదాయల భవనాలపై నుండి వీక్షించారు..దీంతో ఏలాంటి తొక్కిసలాట గానీ, అల్లర్లు గానీ చోటు చేసుకోలేదు..ఈ రథోత్సవ వేడుకల్లో ఎంఎల్ఏ బాలనాగిరెడ్డి తరుపున ఎంపీపీ లవకుశ ఈరన్న, నాడుగేని నాగరాజులు హాజరై ప్రత్యేక పూజలను నిర్వహించారు..అలాగే టీడీపీ తరుపున ఇంచార్జీ రాఘవేంద్రరెడ్డి సోదరులు రామకృష్ణారెడ్డి, మండలనాయకులు ముత్తారెడ్డి, రామిరెడ్డి అలాగే తిక్కారెడ్డి సోదరులు పాలకుర్తి శ్రీనివాసరెడ్డిలు వేరు వేరుగా రథోత్సవంలో పాల్గొని పూజలు చేసారు.. ఈ సందర్బంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా కోసిగి సిఐ మంజునాథ్ నేతృత్వంలో కోసిగి ఎస్ఐ రమేష్‌రెడ్డిల పర్యవేక్షణలో పూర్తి స్థాయిలో పోలీసు బందోబస్తును ఏర్పాటు చేశారు. ఈ రథోత్సవంలో ప్రజలు, భక్తులు అత్యంత ఉత్సహంగా పాల్గొని స్వామి వారికి తమ మొక్కులు చెల్లించుకున్నారు..

## మహిళల అభివృద్ధికి ప్రత్యేక కృషి

**కొత్తపల్లి, మే 1, ప్రభాతవార్త:** మహిళల అభివృద్ధి కోసం డిఆర్‌డిఎ సంస్థ స్వయం సహాయ సంఘాల ద్వారా ప్రత్యేక కృషిచేస్తుందని డిఆర్డీఏ ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీధర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని దుద్యాల గ్రామంలో ఫ్లోర్‌మిల్, మండల కేంద్రంలో పిండిమిషన్, కారంపొడి జిన్నులను ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ డిఆర్డీఏ సంస్థ ద్వారా దుద్యాల గ్రామంలో కొండెపోగు సుబ్బమ్మ, జిన్నుకొరకు ఏపీజీబి బ్యాంకు నుంచి రూ.2,12,000లు మంజూరైనట్లు తెలిపారు. కొత్తపల్లిలో జిన్నుకొరకు రమాదేవికి ఎస్బీఐ బ్యాంకు ద్వారా రూ.3,80,000 రుణం మంజూరైనట్లు తెలిపారు. పిండిమిషన్, కారంపొడి మిషన్, అల్లంపేస్టు, నువ్వుల ముద్దలు దంజే మిషన్, బుడ్డల ఆయిల్ మిషన్‌లను రిబ్బన్‌కట్‌చేసి ప్రారంభించారు. వీటి ద్వారా మహిళలు ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి చెందేందుకు తోడ్పాటునిస్తుందన్నారు. సహకార సంఘం సొసైటి చైర్మన్ నాగేశ్వర్‌రావు యాదవ్, వెలుగు ఏపీఎం పుల్లయ్య, సీసీలు వెంకటరమణ, రామకృష్ణుడు, శివుడు, నరసింహుడు, చెన్నమ్మ, ఓబి ప్రేమమ్మ పాల్గొన్నారు.

## విద్యార్థిని జాస్మిన్‌కు అభినందనల వెల్లువ



**రుద్రవరం, మే 1, ప్రభాతవార్త:** మండల కేంద్రం రుద్రవరంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యనభ్యసించిన జాస్మిన్ గురువారం వెలువడిన పదవతరగతి ఫలితాల్లో మా పాఠశాల తరుపున 572 మార్కులు సాధించి పాఠశాలలో మొదటిస్థానంలో ఉత్తమ ప్రతిభచాటడంతో ఉపాధ్యాయ బృందమంతా విద్యార్థిని జాస్మిన్‌కు అభినందనలు తెలియజేస్తున్నట్లు రుద్రవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం వెంకటరమణ తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మా పాఠశాలలో 10 ఫలితాల్లో మొదటిస్థానంలో 572 మార్కులతో ఉత్తమ ప్రతిభచూపినందుకు ఉపాధ్యాయ బృందం పాఠశాల సిబ్బంది జాస్మిన్‌కు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే రాబోవుకాలంలో విద్యార్థులు ఇంకా మెరుగైన ఫలితాలు సాధించి పాఠశాలను అభివృద్ధి బాటలో ఉన్నత స్థానంలో నిలపాలని మనసార విద్యార్థులను కొరుకుంటున్నామన్నారు.

## గిరిజన బిడ్డకు 535 మార్కులు

**అవుకు రూరల్, మే 1, ప్రభాతవార్త:** గురువారం వెలువడిన పదవతరగతి ఫలితాల్లో కొండమనాయుని పల్లెకు మునెప్ప తాండకు చెందిన గిరిజన బంజరా బిడ్డ చంపావత్ హరినాయక్ 535 మార్కులు సాధించడంతో రాయలసీమ యువ నాయకులు అఖిలభారత బంజరా సేవా సంఘం నాయకులు ప్రతిభ చూపిన విద్యార్థిని వారి తల్లిదండ్రులను శుక్రవారం సన్మానించారు. ఈసందర్భంగా రాయలసీమ ఉద్యమ యువ నాయకులు సీమ కృష్ణ రాథోడ్, అఖిల భారత బంజరా సేవా సంఘం అవుకు మండల ఉపాధ్యక్షులు చంపావత్ భాస్కర్ నాయక్‌లు మాట్లాడుతూ గిరిజన బిడ్డ అయిన చంపావత్ హరినాయక్ 535 మార్కులు సాధించడం సంతోషదాయకమన్నారు. ఉన్నత చదువులు చదివి మరింత ఉన్నత శిఖరాలను చేరాలని వారు ఈసందర్బంగా తెలియజేశారు.

## మైపర్‌లో ఘనంగా సమ్మర్ ఇంటెన్సివ్ లాంచింగ్ ప్రొగ్రాం



**కర్నూలు విద్య, మే 1, ప్రభాతవార్త:** నగరంలోని ఏ క్యాంపు నందు గల మైపర్ ఫార్మసీ కళాశాల యందు విద్యార్థులకు సమ్మర్ఎంట్రన్స్ ప్రొగ్రామ్ కొరకు బ్రోచర్ను ఆవిష్కరించడం జరిగింది. ముఖ్యఅతిథిగా కళాశాల డైరెక్టర్ డా.ఆదిమూలపు సతీష్ పాల్గొని బ్రోచర్ని విడుదల చేయడం జరిగింది. విద్యార్థులు ఈ ఇంటర్నిషిప్ విధిగా పాల్గొని జబ్బులు వాటి యొక్క దయాగ్నసిస్ మరియు కమ్యూనిటీ క్లినిక్ సర్వీసెస్ గురించి విద్యార్థులు అనుభవపూర్వక ఆధ్యాయనం ద్వారా నేర్చుకోవడం జరుగుతుందని తెలియజేశారు. ఈప్రొగ్రాం ఫార్మ డి ఫస్టియర్, ఫార్మ డి సెకండియర్ విద్యార్థుల కోసం డిజైన్ చేయడం జరిగింది. దీనిని విద్యార్థులు వినియోగించుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎం రాజ్‌కుమార్, వైస్ ప్రిన్సిపాల్ డా.కాసర్ల సురేష్, ప్రొగ్రామ్ కో ఆర్డినేటర్స్ సికిందర్ బాబా, కృపా జెసింత్, రెహానా భాను, విద్యార్థులు పాల్గొన్నారు.

## కొండమ నాయునిపల్లెలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణి

**అవుకు రూరల్, మే 1, ప్రభాతవార్త:** అవుకు మండలం కొండమనాయుని పల్లె గ్రామంలో ఎన్టీఆర్ భరోసాపెన్షన్లు టీడీపీనాయకులు రాయలసీమ ఉద్యమ యువనాయకులు శుక్రవారం పంపిణి చేశారు. టీడీపీ నాయకులు ఆకుల విశ్వనాథ్‌రెడ్డి, చంపావత్ శ్రీరాముడు నాయక్, రాయలసీమ ఉద్యమ యువ నాయకులు సీమ కృష్ణ రాథోడ్‌లు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడుపుతూ ఎన్ని ఇబ్బందులున్నా నెల మొదటిరోజే పెన్షన్లు పంపిణి చేయడంలో ముందుంటుందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రాన్ని కేంద్రంతో కలిసి అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తున్నారని రాష్ట్రానికి పరిశ్రమలు,ఉద్యోగాల కల్పనతీసుకోస్తు న్నారన్నారు. కొండమనాయునిపల్లె గ్రామ డిజిటల్‌అసిస్టెంట్ రవి,గ్రామ టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## జనగణన ప్రారంభం

**పాములపాడు, మే 1, ప్రభాతవార్త:** దేశవ్యాప్తంగా 2027 సంవత్సరానికి నిర్వహిస్తున్న జనగణన కార్యక్రమం పాములపాడు మండలంలో శుక్రవారం తహశీల్దార్ సుభద్రమ్మ ప్రారంభించినట్లు తెలిపారు. ఆమె మాట్లాడుతూ జనగణనలో కుటుంబ వివరాలను పూర్తిగా డిజిటలైజేషన్ విధానంలో నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. గృహాల జాబితా, జనాభా లెక్కలు ముఖ్యంగా ఈగణనలో ఇంటికి నిర్మించిన మెటీరియల్, సొంత ఇల్లా, లేదా, తాగునీరు, విద్యుత్ సదుపాయాల వివరాలు సేకరించడం జరుగుతుందని అదేవిధంగా ఇంటర్నెట్, మొబైల్ వినియోగంపై సమాచారం సేకరించి నమోదుచేయడం జరుగుతుందని కుటుంబంలో నివసిస్తున్న వ్యక్తుల సంఖ్య, వివాహిత జంటల వివరాలు అంశాలను ఈజనగణన నమోదుచేయడం జరుగుతుందని ప్రజలు తమవద్దకు అధికారులు వచ్చినప్పుడు ఎలాంటి తప్పిదాలు లేకుండా సరైన సమాచారం ఇచ్చి సహకరించాలన్నారు. రీసర్వే డీటీ సుప్రియ,ఏఎస్ఓ తేజశ్రీ,డిజిటల్ అసిస్టెంట్ గౌస్‌లు పాల్గొన్నారు.

## మెట్టుపల్లిలో పర్యావరణ హిత కార్యక్రమం



**అవుకు రూరల్, మే 1, ప్రభాతవార్త:** నంద్యాల జిల్లా అవుకు మండలం మెట్టుపల్లి గ్రామంలో ఒక వినూత్నమైన మరియు పర్యావరణ హిత కార్యక్రమం చోటుచేసుకుంది. తన సోదరుడి వివాహానికి ఆహ్వానపత్రికలు ముద్రించకుండా పెళ్లి కుమారుడు తన సోదరుదు గణేష్‌రెడ్డి ఒక మంచి ఆలోచనతో చెట్టు మొక్కలను ఆహ్వానపత్రికలుగా ఉపయోగించారు. బంధుమిత్రులకు, గ్రామ ప్రజలకు చెట్టుమొక్కలను అందజేసి వాటిని స్వీకరించడం ద్వారా వివాహ వేడుకకు ఆహ్వానం తెలిపినట్లుగా భావించారు. ఈవిధానం ద్వారా పర్యావరణ పరిరక్షణకు కూడ ఒక మంచి సందేశం ఇచ్చారు. ఈఆలోచనను చూసిన గ్రామపెద్దలు, కుటుంబ సభ్యులు, స్నేహితులు ఎంతో ఆనందం వ్యక్తం చేస్తు భవిష్యత్తులో ఇలాంటి కార్యక్రమాలు అందరు అనుసరించాలనే అభిప్రాయం వ్యక్తం చేశారు. చెట్లు నాటడం ద్వారా పర్యావరణాన్ని కాపాడటంలో ఇది ఒక మంచి అరంభమని పేర్కొన్నారు.

## టీబీ వ్యాధి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**గోనెగండ్ల,మే,1, ప్రభాతవార్త :** టీబీ వ్యాధి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వైద్యురాలు రంగారవళి కోరారు.శుక్రవారం ప్రభుత్వ ఆసుపత్రియందు టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు.అందులో బాగంగా ఆమె మాట్లాడుతూ సోమ,మంగళ,బుధవారాలలో గోనెగండ్ల ప్రభుత్వ ప్రాథిమిక ఆరోగ్య కేంద్రంలో గురు,శుక్రవారంలో గంజహళ్లి గ్రామం నందు ఉచితంగా టీబీ ఎక్స్‌రే ఊపిరితిత్తుల పరీక్షలు నిర్వహించబడుతాయిని తెలిపారు.టీబీ అంటువ్యాధి కావున అప్రమత్తంగా ఉండాలన్నారు. వ్యాధి లక్షణాలు గురించి వివరిస్తు రెండు వారాలు దగ్గు,జ్వరం, రాత్రిపూట చెమటలు,దగ్గితే రక్తం పడటం,ఛాతీ నొప్పి,శ్వాస ఆడకపోవడం,బరువు తగ్గడం,ఆకలి లేకపోవడం, అలసట ఉన్నట్లు ఉంటే వెంటనే ప్రభుత్వ వైద్యశాలలో పరీక్షలు చేయించు కోవాలన్నారు. అలాగే 60 ఏళ్లు పైపడిన వృద్దులకు పొగ,త్రాగేవారు,మద్యపానం సేవించే వారికి ఉచితంగా పరీక్షలు చేయబడుతుందన్నారు.ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## ఎనిమిది గంటల పని విధానానికి తూట్లు

**చాగలమరి, మే 1, ప్రభాతవార్త :** ఎనిమిది గంటల పని విధానానికి తూట్లు పొడిచాయని, ఉన్న ప్రభుత్వ రంగ పరిశ్రమలన్నింటినీ మూసివేసి, కొత్త పరిశ్రమలు ఏర్పాటు చేయకుండా ఉన్న ఉపాధిని హరించి వేశారని మండల సిఐటియు నాయకులు ఈ మహబూబ్ బాషా గుత్తి నర్సింలు అన్నారు. శుక్రవారం స్థానిక పోలీస్ స్టేషన్ సమీపంలోని చావిడి వద్ద మేడే సందర్భంగా వారు జెండాను ఆవిష్కరించారు. వారు మాట్లాడుతూ కార్మికుల రక్తంతో తడిసిన గుడ్డలే జెండాలుగా గుర్తించి నాటి నుండి నేటి వరకు ప్రపంచవ్యాప్తంగా కార్మికులు మే డే ఉత్సవాలు నిర్వహించుకుం టున్నారు. నాడు పని గంటల తగ్గింపు కోసం పోరాటం చేస్తే నేడు మన భారతదేశంలో మోడీ, చంద్రబాబు పుణ్యామా అంటూ ఉపాధి కోసం పోరాడాల్సిన దుస్థితి ఏర్పడిందన్నారు. హమాలీలు ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

## ఒంటెద్దు బండలాగుడు పోటీలు ప్రారంభం



**చాగలమరి, మే 1, ప్రభాతవార్త :** స్థానిక దస్తగిరి స్వామి (కట్టమీద స్వామి) పురుషు మహోత్సవమును పురస్కరించుకొని నిర్వహించిన ఒంటెద్దు బండలాగుడు పోటీలను టిడిపి రాష్ట్ర మైనార్టీఉపా ధ్యక్షులు ఎంఎస్ అన్సర్ భాష, కొలిమి హుస్సేన్ వల్లి, కొలిమి బాబు షరీఫ్, జెట్టి నాగరాజు లు శుక్రవారం ప్రారంభించారు. కమిటీ సభ్యులు ఆలంసా గారి మోలాలి ఆలంశ గారి హనీఫ్ లో మాట్లాడుతూ ఈనెల 1 2 తేదీలలో దస్తగిరి స్వామి ఉరుసు మహోత్సవం నిర్వహిస్తున్నామన్నారు. ఉరుసు సందర్భంగా సేద్యపు ఎద్దులచే బండలాగుడు పోటీలు, ఒంటెద్దు ల బండలాగుడు పందెము నిర్వహిస్తున్నామన్నారు కురుసు మహోత్సవం సందర్భంగా అక్కడికి వచ్చిన భక్తులందరికీ రెండు రోజులపాటు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు .

## వృద్ధులు, దివ్యాంగుల ఆసరాగా కూటమి ప్రభుత్వం.!



**చిప్పగిరి, మే 1, ప్రభాతవార్త :** వృద్ధులు,వితంతువులు, దివ్యాంగులకు కూటమి ప్రభుత్వం ఆసరాగా నిలుస్తూ వారి జీవితంలో వెలుగులు నింపుతుందని బెల్డోన సొసైటీ బ్యాంక్ చైర్మన్ కొండా రామాంజనేయులు అన్నారు.శుక్రవారం మండల కేంద్రమైన చిప్పగిరిలో ఎంపీడీవో అల్లాబకాష్ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్లను బెల్డోన సొసైటీ బ్యాంక్ చైర్మన్ కొండా రామాంజనేయులు చేతుల మీదుగా అందజేశారు.ఈ సందర్భంగా కొండా రామాంజనేయులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిరుపేదల కుటుంబాలకు ఆసరాగా ఉండాలనే గత ప్రభుత్వంలో ఉన్న రూ.3000 ఉన్న పెన్షన్ ఒకేసారి 4,000 వేలకు పెంచారని,వికలాంగులకు 6000 వేల రూపాయలు అలాగే మంచానికి పరిమితమైన వారికి 15 వేల రూపాయలు మరియు డయాలసిస్ బాధితులకు నెలనెల పదివేలు అందిస్తున్నారని వివరించారు.ఈ కార్యక్రమంలో వెల్ఫేర్ అసిస్టెంట్ అపర్ణ,టిడిపి నాయకులు కొత్తకోట అశోక్, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## కౌలు రైతులు తప్పనిసరిగా కౌలు కార్డులు తీసుకోవాలి..!



**చిప్పగిరి, మే 1, ప్రభాతవార్త :** మండలంలోని ఆయా గ్రామాలలో కౌలుకు వ్యవసాయం చేస్తున్న రైతులు తప్పనిసరిగా కౌలు కార్డులు తీసుకోవాలని చిప్పగిరి మండల వ్యవసాయ అధికారి శ్రీరామ్ ప్రవీణ్ సూచించారు. శుక్రవారం రైతు సేవా కేంద్రం నందు రైతులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఏవో శ్రీరామ్ ప్రవీణ్ మాట్లాడుతూ స్థానిక వీఆర్వోల వద్ద సిసిఆర్సి కౌలు కార్డులు తీసుకోవాలని,దీనివల్ల ప్రభుత్వ పథకాల చేయూత ఉంటుందని,భూ యజమానులకు ఎలాంటి నష్టం ఉండదని ఏవో చెప్పారు.అలాగే ప్రతి రైతు విశిష్ట రిజిస్టర్ నెంబర్ కలిగి ఉండాలని,గ్రామంలో లేనివారు ఆర్ఎస్కే సిబ్బందిని ఫోన్ ద్వారా సంప్రదించి ఓటిపి తెలుసుకొని రిజిస్టర్ చేయించుకోవాలన్నారు.వచ్చే ఖరీఫ్ సీజన్ పంట కాలమునకు ఏపీఎఫ్ఆర్,ఏపీఏఐఎంఎస్ యాప్ ఉన్న రైతులకే ఎరువులు,పథకాలు వర్తిస్తాయని ఏవో శ్రీరామ్ ప్రవీణ్ వివరించారు.ఈ సమావేశంలో ఈవో రమాదేవి,ఆర్ఎస్ కె సిబ్బంది,రైతులు పాల్గొన్నారు.

## అణిచివేత హద్దు దాటితే..

### : తిరుగుబాటు తప్పదని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు హెచ్చరిక..




**డోన్, మే 1, ప్రభాతవార్త :** కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం మే డే స్పూర్తితో ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని 140 మే డే సందర్భంగా సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఓబులు అన్నారు శుక్రవారం కొండపేట సిఐటి కార్యాలయం నందు సిఐటియు పథకాన్ని సీనియర్ నాయకులు కొండయ్య ఆవిష్కరించారు పట్టణ అధ్యక్షులు మాణిక్యం శెట్టి అధ్యక్షతన కార్యక్రమం నిర్వహించారు అనంతరం ఓబుల్ గారు మాట్లాడుతూ 140 ఏళ్ల క్రితం అమెరికాలోని చికాగో నగరంలో ఏ హక్కుల కోసమైతే కార్మికుల పోరాటాలు జరిగి కొందరు కార్మికులు దానాలతో హక్కులు సాధించుకున్నారు అని తెలిపారు అదే హక్కుల కోసం రక్షించుకోవడానికి మళ్లీ రోడ్డు ఎక్కవలసిన దుస్థితి కార్మిక వర్గానికి ఏర్పడడం నేటి పాలకుల కార్మిక వ్యతిరేక నిరంకుశ విధానాలకు నిదర్శనం అన్నారు ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల హక్కులను నెరవేర్చాలని డిమాండ్ చేశారు హక్కులను కాలరాసే లేబర్ కోడ్స్ రద్దు చేయాలన్నారు కార్మికుల హక్కులను ప్రభుత్వాలు నెరవేర్చకపోతే ప్రభుత్వాలకు పతనం తప్పదని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో శ్రీకాంత్ సుబ్బరాయుడు వెంకటసుబ్బారెడ్డి గోపాల్ సంజీవ రాయుడు ఆదినారాయణ రెడ్డి మహమ్మద్ వెంకటేష్ సన్నీ బేగం పట్టణ కార్యదర్శి శివరాం తదితరులు పాల్గొన్నారు.

## 20ఎకరాలు మేతకు నిప్పు పెట్టిన దుండగులు



**గోనెగండ్ల, మే 1, ప్రభాతవార్త :** మండల పరిధిలోని చిన్ననేలటూరులో గ్రామంలో గుర్తు తెలియని దుండగులు ఈడిగ లక్ష్మన్నకు చెందిన 20ఎకరాల మేతకు శుక్రవారం సాయంత్రం నిప్పు పెట్టారు. దీంతో దాదాపు రూ.2లక్షల నష్టం వాటిల్లినట్లు బాధిత రైతు లక్ష్మన్న తెలిపారు.బాధితుడు అంధించిన సమాచారం మేరకు తనకు ఉన్న 20ఎకరాలు మేతను గ్రామ శివార్లని తన దొడ్డి యందు నాలుగు గడ్డి వాములుగా ఏర్పాటు చేసుకున్నాడు.అయితే గుర్తు తెలియని దుండగులు సాయంత్రం నాలుగు గడ్డి వాములకు నిప్పు పెట్టి పారిపోయారు.నాలుగు గడ్డి వాములు కాలి బూడిదయ్యాయి. దాదాపు రూ.2లక్ష ఆస్తినష్టం జరిగింది.మంటలను ఆదుపు చేసేందుకు గ్రామస్థులు ప్రయత్నించారు. అయితే మంటలు అదుపుకాలేదు .దీంతో ఫైర్ సిబ్బందికి ఫోన్ చేయడంతో హుటాహుటిన ఫైర్ సిబ్బంది సంఘటానా స్థలంను చేరుకొని మంటలను అదుపులోకి తీసుకువచ్చింది.అయితే మేత నష్టపోయిన రైతు లక్ష్మన్నకు ప్రభుత్వం మేత కొనేందుకు ఆర్థిక సహాయం అందజేయాలని గ్రామస్థులు కోరుతున్నారు.

## అనాధికారికంగా విత్తన, బయో కెమికల్స్ నిల్వలు ఉంటే చర్యలు తీసుకుంటాం

**గోనెగండ్ల, మే 1, ప్రభాతవార్త :** ఎరువుల దుఖానాలలో అనాధికారికంగా విత్తనాలను,బయోకెమిల్స్‌ను నిల్వ ఉంచుకుంటే ఆ దుఖానలపై కేసులు నమోదు చేసి చర్యలు తీసుకుంటామని వ్యవసాయ శాఖ కమిషనర్ కార్యాలయ వ్యవసాయ సంచాలకులు డీ.ప్రవీణ్‌కుమార్,మోహన్‌కుమార్ అన్నారు.శుక్రవారం మండల కేంద్రమైన గోనెగండ్లలోని కిరణ్ హైబ్రిడ్స్, కిసాన్‌మాల్ దుకాణాలను వ్యవసాయశాఖ అధికారులు ఆకస్మిక తనిఖీలు చేశారు.రికార్డులను పరిశీలించారు.ఆ దుఖానాలలో ఉన్న పత్తి విత్తనాలను హెచ్‌టీ పరీక్షలు నిర్వహించారు.నెగటిన్ రావడం జరిగింది.అలాగే కిరణ్ హైబ్రిడ్ దుకాణం నందు అనాధికారికంగా మిర్చి విత్తనాలను నిల్వ ఉంచినట్లు అధికారులు గుర్తించారు.వాటి విలువ రూ.2,65,000,గా గుర్తించి వాటిని సీజ్ చేశారు.కిసాన్‌మాల్ దుకాణంలో అనాధికారికంగా నిల్వ ఉంచిన బయోకెమికల్స్ రూ.2,03,461 విలువ చేసే బయోమందులను అధికారులు సీజ్ చేశారు.విలువ చేసే బయోమందులను అధికారులు సీజ్ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనాధికారికంగా విత్తన నిల్వలను గాని బయోమందులను నిల్వ చేసుకొని అక్రమంగా అమ్మకాలు జరిపితే ఆ దుఖానాల పై చర్యలు తీసుకుటామని వారు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మిగనూరు ఏడీఏ మహమ్మద్ ఖాద్రీ,ఏవో హేమలత సిబ్బంది పాల్గొన్నారు.

## కార్మిక సంక్షేమమే తమ లక్ష్యయ్య, బోయ క్రాతి నాయుడు



**కర్నూలు అర్బన్, మే 1, ప్రభాతవార్త :** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల హక్కులను కాలరాస్తున్నాయని ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షులు బి. బతుకన్న ఆరోపించారు. 140వ ప్రపంచ కార్మిక దినోత్సవం సందర్భంగా జిల్లా ఐఎన్టీయూసీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ముందుగా ఐఎన్టీయూసీ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ జడ్జి లీల వెంకట శేషాద్రి, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు బి. క్రాంతి నాయుడు, సిటీ కాంగ్రెస్ అధ్యక్షులు షేక్ జిలాని భాష ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.బతుకన్న మాట్లాడుతూ కార్మికుల శ్రమకు తగిన ఫలితం దక్కడం లేదని, కార్మికులే సమాజానికి ఆధారం అని అన్నారు. కార్మిక సంక్షేమమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ జడ్జి లీల వెంకట శేషాద్రి మాట్లాడుతూ కార్మికులకు ఉచిత న్యాయ సహాయం అందుబాటులో ఉందని తెలిపారు. ఎలాంటి సమస్యలు ఉన్నా దరఖాస్తు ద్వారా తెలియజేస్తే తక్కువ సమయంలో పరిష్కారం చేస్తామని చెప్పారు. అలాగే శ్రామ్ కార్డులు తప్పనిసరిగా పొందాలని సూచించారు. జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు క్రాంతి నాయుడు మాట్లాడుతూ 1886లో చికాగోలో కార్మికుల హక్కుల కోసం జరిగిన ఉద్యమం ద్వారా కార్మిక ఐక్యత బలపడిందని గుర్తుచేశారు. కాంగ్రెస్ పార్టీ ఎప్పటికీ కార్మికుల పక్షాన ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

# డాక్టర్ అంబేద్కర్ గురుకులంలో బాలికలు వందశాతం ఉత్తీర్ణత

**పగిడ్యాల, మే 1, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖ 2025-26 విద్యాసంవత్సరానికి నిర్వహించిన 10వతరగతి పబ్లిక్ పరీక్ష ఫలితాలు ప్రకటించడం జరిగింది. అయితే నంద్యాల జిల్లాలో 16పాఠశాలలో వంద శాతం విద్యార్థులు ఉత్తీర్ణులు అయ్యారు. పగిడ్యాల మండలం లక్ష్మాపురం అంచవద్ద ఉన్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గురుకుల బాలికలపాఠశాలలో 79మంది పరీక్షలు రాయగా 79మంది ఉత్తీర్ణులు వందశాతం అయ్యారు. 600మార్కులకు 582మార్కులు సాధించిన ఇ.షన్ముఖప్రిక గురుకులం టాపర్‌గా నిలిచింది. పగిడ్యాల మండల 2వ మండల టాపర్‌గా నిలిచిందనీ ప్రిన్సిపాల్ వెంకటరమణమ్మ శుక్రవారం తెలిపారు. యం.అమృత 572మార్కులు సాధించి 2వ స్థానం, జె.అనిత 571మార్కులు సాధించి గురుకులంలో 3వస్థానంలో నిలిచినట్లు ప్రిన్సిపల్ తెలిపారు. ఏపిమోడల్ స్కూల్‌లో 98మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 96మంది ఉత్తీర్ణులు కావడంతో 98శాతం ఉత్తీర్ణత సాధించారు. 600మార్కులకు గాను 586మార్కులు సాధించిన రిజ్వాన స్కూల్ టాఫర్, మండల టాఫర్‌గా నిలిచినట్లు ప్రిన్సిపాల్ మల్లికార్జునరెడ్డి తెలిపారు. నిహారిక 577మార్కులు సాధించి 2వస్థానంలో నిలవగా, జె,అనిత, మస్రత్ 573 మార్కులు ఇద్దరు సమానంగా సాధించి 3వ స్థానంలో నిలిచినట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. పగిడ్యాల జెడ్పీపాఠశాలలో 32 మంది పరీక్షలకు రాయగా 30మంది ఉత్తీర్ణులయ్యారు. 94శాతం ఉత్తీర్ణతసాధించగా డి.యశ్వంత్‌కుమార్ 600మార్కులకు 576మార్కులు సాధించి స్కూల్ టాఫర్‌గా నిలిచి మండలలో 3వ టాఫర్‌గా నిలిచినట్లు హెచ్ఎం కె.మధుసూధనరావు తెలిపారు. యం.వరప్రసాద్ 526మార్కులు సాధించి స్కూల్ 2వస్థానంలో, బి.రవికుమార్ 512మార్కులు సాధించి మూడవస్థానంలో నిలిచినట్ల హెచ్ఎం తెలిపారు. స్థానిక కస్తూర్బా బాలికల విద్యాలయంలో 39మంది బాలికలు పరీక్షలు రాగయా 38మంది ఉత్తీర్ణులయ్యారు. 97.5శాతం ఉత్తీర్ణులుకాగా కె.అరుణ 600మార్కులకు 563మార్కులు స్థాధించి విద్యాలయం టాఫర్‌గా నలిచినట్లు ప్రిన్సిపాల్ ఉష తెలిపారు. డి.రాథ 545మార్కులు సాధించి రెండవస్థానంలో నిలింది. ఎన్.ప్రవళిక 543మార్కులు సాధించి మూడవస్థానంలో నిలిచినట్లు ప్రిన్సిపాల్ తెలిపారు.మండలంలోని నెహ్రూనగర్ జెడ్పీపాఠశాలో 52మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 51మంది ఉత్తీర్థులు కావడంతో 98.8శాతం ఉత్తీర్ణతసాధించిగా చంద్రతేజ 562మార్కులు సాధించి స్కూల్ టాఫర్‌గా నిలిచినట్లు హెచ్ఎం పి.పెద్ద నాగన్న తెలిపారు. పి.ముచ్చుమర్రి జెడ్పీపాఠశాలలో 50మంది పరీక్షలకు హాజరుకాగా 48మంది ఉత్తీర్ణులయ్యారు. 96శాతం ఉత్తీర్ణతసాధించగా 535మార్కులు సాధించిన బి.చంద్రన స్కూల్ టాఫర్‌గా నిలిచినట్లు నాగమ్మ తెలిపారు.మండల పరిధిలోని ప్రాతకోట జెడ్పీపాఠశాలలో 81మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 71మంది ఉత్తీర్ణులు కావడంతో 87.65శాతం ఉత్తీర్ణతసాధించగా 548మార్కులు సాధించిన డి.జాస్మిన్ స్కూల్ టాఫర్‌గా నిలిచినట్లు హెచ్ఎం సువర్ణ తెలిపారు. **పగిడ్యాల మండలం ఉమ్మడి కర్నూలు జిల్లాలో 96.72 శాతం సాధించి ప్రథమస్థానంలో నిలిచిందనీ ఎంఈఓ సుభాన్ తెలిపారు.** పరీక్షల్లో బాలురు 170మంది ఉత్తీర్ణులు కాగా బాలికలు 243మంది ఉత్తీర్ణులయ్యారు. బాలికలు ఎక్కవశాతం ఉత్తీర్ణతసాధించడంతోపాటు ఎక్కువమార్కులు సాధించి మండల టాఫర్స్‌గా 1,2 స్థానంలో రిజ్వాన, షన్ముఖప్రియ నిలిచారనీ ఎంఈఓ సుభాన్ తెలిపారు.

## 3న ఉచిత మెగా వైద్య శిబిరం

**వెలుగోడు, మే 1, ప్రభాతవార్త:** ఈ నెల 3వ తేదీన వెలుగోడు వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్యశిబిరం వాసవి క్లబ్ ప్రసిడెంట్ బలుసా రాము, సెక్రటరీ టి.నాగరాజు, కోశాధికారి నాగేళ్ల చంద్రశేఖర్, జోన్ ఛైర్మన్ టి.సంజీవరాయ ప్రాద్ ఆధ్వర్యంలో నిర్వహించబడుతుందని వారు తెలిపారు. ముఖ్య అతిథులుగా వాసవి ఇంటర్నేషనల్ క్లబ్ జిల్లాగవర్నర్ లింగం నాగశైలజ, ప్రోగ్రాం కో-ఆర్డీనేటర్ బాదం నాగేంద్ర, జిల్లా క్యాబినేట్ సెక్రటరీ బళ్లాని సాయిసూర్య, వెలుగోడు వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానం ప్రసిడెంట్ లాలం సుధాకర్ పాల్గొంటారని నిర్వాహకులు తెలిపారు. డాక్టర్.ఎస్.వినోద్‌కుమార్ (ఈఎన్‌టి), డాక్టర్.ఎస్.అరుణ కుమారి, స్త్రీ వైద్య నిపుణురాలు,డాక్టర్. లక్ష్మయ్య నేత్ర వైద్య నిపుణులు, డా.ఎస్.సుసుమ చర్మ వ్యాధుల వైద్య నిపుణురాలు, డా.కె.వి.సుధాకర్ చిన్నపిల్లల వైద్య నిపుణులు, డా.అర్చన కొప్పుల దంతవైద్యులు పాల్గొంటారని నిర్వాహకులు తెలిపారు.

## కార్మీక చట్టాల పరిపక్షణకై ఉద్యమాలు చేపడుదాం

**పత్తికొండ,మే 1,ప్రభాతవార్త:** ప్రపంచ కార్మీకులారా ఏకంకండి కార్మీక చట్టాల పరిరక్షణకై ఉద్యమాలు చేపడుదామని సిపిఐ జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య, ఏఐటియూసీ జిల్లా అధ్యక్షులు ఎన్.కృష్ణమూర్తి పిలుపు నిచ్చారు. శుక్రవారం ఏఐటియూసీ ఆధవ్యంలో 140 వ మేడే వేడుకలను ఘనంగా నిర్వహించారు. తేరు బజార్ నుండి నాలుగు స్థంభాల మండపం వరకు కార్మీకులతో ర్యాలీ నిర్వహించి కూరగాయాల మార్కెట్ వద్ద జెండా ఎగురవేశారు. అనంతరం ఏఐటియూసీ అధ్యక్షులు నెట్టేకంఠయ్య అధ్యక్షతన బహిరంగ సభను నిర్వహించారు. ఈ సందర్భంగా బి.గిడ్డయ్య మాట్లా డారు. ఏఐటియేసీ నాయకులు ఎం.రంగన్న, సిపిఐ నాయకులు నబిరసూల్, యు.కారుమంచి. సుల్తాన్, రామాంజనేయులు, గురుదాస్, తిమ్మయ్య, పెద్ద ఈరన్న పాల్గొన్నారు.

## ఉపాధి పనుల్లో నాణ్యత పాటించాలి

**తుగ్గలి,మే 1,ప్రభాతవార్త:** మండల పరిదిలోని ఎద్దులదొడ్డి గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను శుక్రవారం ఏపివో రామకృష్ణ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఆయన కూలీలతో మాట్లాడి పనుల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఏపివో మాట్లాడుతు ఉపాధి హామీ పనులను ప్రభుత్వం నిర్దేశించిన కొలతల ప్రకారం పూర్తి చేయాలని, కొలతల ప్రకారం పని చేసినప్పుడే కూలీలకు పూర్తి వేతనం అందుతుందన్నారు. పనుల్లో ఎక్కడానాజీ పడకుండా నాణ్యత పాటించాలని సిబ్బందిని ఆదేశించారు. గ్రామంలో కల్పించిన ఈ ఉపాది అవకాశాన్ని ప్రతి కూలీ సద్వినియోగం చేసుకోవాలని, నిభంధనల ప్రకారం కూలీలు తమ వేతనాన్ని పొందేలా పొందేలా చూడాలని తెలిపారు. ఈసీ రాజశేఖర్, టిఏలు. ఫీల్డ్ అసిస్టెంట్ రవి, సీనియర్ మేటీ , కూలీలు పాల్గొన్నారు.

## మేడే ఉద్యమ స్ఫూర్తితో..




**నందికొట్కూరు,మే 1,ప్రభాతవార్త:** ప్రపంచ కార్మీక 140వ దినత్సోవం సంధర్భంగా ఐ.ఎఫ్.టి.యు. ఆధ్వర్యంలో పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించి అనంతరం 8 సెంటర్లలో జెండాలను ఆవిష్కరించారు. అనంతరం ఐ.ఎఫ్.టి.యు. జిల్లా అధ్యక్షుడు పి.మజీద్‌మియ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో సిపిఐ(ఎం.ఎల్) న్యూడెమోక్రసీ పార్టీ జిల్లా కార్యదర్శి వై.నరసింహులు మాట్లాడుతు కేంద్రంలోని నరేంద్రమోడీ ప్రభుత్వం 29 కార్మీక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్లను2026 ఏప్రిల్ 1 నుండి అమలు చేస్తున్నదని, కార్పోరేట్ కంపెనీల లాభాలను, వారి దోపిడిని రక్షించే ఉద్దేవ్యంతో ఈ సవరణ వెనుక దాగిఉందన్నారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న జాతీయ ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా మేడే స్పూర్తితో ఉద్యమించాలని ఆయన పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టియు రాష్ట్ర సహాయ కార్యదర్శి అరుణ్‌కుమార్, మున్సిపాల్ వర్కర్స్ యూనియన్ అద్యక్షులు గోవిందు, పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ నరసప్పస్వామి విగ్రహా ప్రతిష్టాపన కార్యక్రమం



**ఆస్పరి,మే 1,ప్రభాతవార్త:** మండల పరిదిలోని తంగరడోన గ్రామంలో శుక్రవారం శ్రీనరసప్ప స్వామి విగ్రహా ప్రతిష్టాపన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఉదయం ఆలయ పురోహితుడు గరుడాద్రి రామసుబ్బయ్య శాస్త్రి ఉదయం ఏడు గంటల నుండి 8.30 వరకు మంత్రస్థాపన, నవరత్న పంచలోహా స్థానం, విగ్రహా ప్రతిష్ట కలవాసము, ప్రాణ ప్రతిష్ట, బలి పూజ హోమం, పూర్ణాహుతి, తదితర పూజాకార్యక్రమాలు నిర్వహించారు. 12 గంటల నుంచి 12.30 వరకు తీర్థప్రసాదాలు అందజేశారు.గ్రామంలో ఉదయం నుంచే ఆడపడుచులు ఒడి బియ్యం పోసుకొని ఆలయంలో స్వామివారికి వడి బియ్యం సమర్పించి స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో భక్త బృందం బెల్లం పెద్ద రంగన్న, దుమ్మన్న, దస్తగిరి, చిన్న, ఉమాపతి, బైటింటి రంగముని, మునిస్వామి, ఈరన్న, రాఘువ పాల్గొన్నారు.

## జనగణన నమోదు ప్రక్రియ ప్రారంభం

**జూపాడుబంగ్లా,మే 1,ప్రభాతవార్త:** జనగణన 2027 లో భాగంగా జూపాడుబంగ్లా మండలంలో మొదటి విడత ఇండ్ల గణన ఇండ్ల నమోదు కార్యక్రమం శుక్రవారం ప్రారంభమైంది. కొన్ని గ్రామాలలో తహాసిల్దార్ మరియు చార్జ్ ఆఫీసర్ చంద్రశేఖర్ నాయక్, ఎంపిడివో మరియు ఆడిషనల్ చార్జ్ ఆఫీసర్ డి.గోపికృష్ణ, సర్వే చేసిన కొన్ని ఇండ్లను యాదృచ్ఛికంగా క్షేత్రస్థాయిలో పర్యటించి పరిశీలిన చేశారు. పించన్ల పంపిణి అనంతరం ఎన్యూమరేటర్లు క్షేత్రస్థాయిలో వారికి కేటాయించిన బ్లాకులలో కొన్ని ఇండ్ల నమూనాలను లే అవుట్ మ్యాపుల్లో గీయడం జరిగిందని సూపర్‌వైజర్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీటీ నాగన్న, ఏఎస్ఓ మరియు టెక్నికల్ అసిస్టెంట్ హానుమంతు, సూప్‌వై.ర్ బిచ్చారెడ్డి, ఎన్యూమరేటర్ సుదాకర్ తదితరులు పాల్గొన్నారు.

## శాంతి భద్రతలకు భంగం కలిగిస్తే కఠిన చర్యలు




**జూపాడుబంగ్లా,మే 1,ప్రభాతవార్త:** మండలంలో ఎవరైన శాంతి భద్రతలకు భంగం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని జూపాడుబంగ్లా ఎస్సై కె.మల్లికార్జున హెచ్చరించారు. శుక్రవారం మండల కేంద్ర మైన జూపాడుబంగ్లా గ్రామంలో జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాలతో మహిళలపై జరిగే అఘాయిత్యాలను ఎదుర్కోనేందుకు మహిళలతో అవగాహనసభ నిర్వహించారు.శక్తియాప్ శాంతి భద్రతల నిర్వహణ,బాల్య వివాహాలనివారణ, పోక్సో కేసులు, మహిళలు, చిన్న పిల్లలపై నేరాలు మరియు సైబర్ క్రైమ్ సమాచారం వంటి అంశాలపై అవగాహన కల్పించారు.టోల్ ప్రీ, హెల్పలైన్ డైల్ 100,112,1930 నంబర్ల గురించి వివరించారు.

## కిశోరి వికాసం పై అవగాహన సదస్సు

**నందికొట్కూరు,మే 1,ప్రభాతవార్త:** పట్టణంలోని 11, 15,అంగన్వాడీ కేంద్రాలలో కిశోరి వికాసం కార్యక్రమంలో భాగంగా పరిచయ మరియు అవగాహన సదస్సు నిర్వహించారు. శుక్రవారం జరిగిన ఈ కార్యక్రమానికి జిల్లా బాలల సంరక్షణ అధికారి స్వప్న ప్రియదర్శిని హాజరయ్యారు. ఆమె 10-19 సంవత్సర పిల్లల కౌమార ప్రాయంలోని బాలబాలికలకు కౌమార ప్రాయం అంటే బాల్య దశ నుండి పెద్దవారిగా ఎదిగే దశ , తొమ్మిదేళ్ళ నుండి 19 ఏళ్ళ మధ్య వయస్సును కౌమార దశగా పరిగణిస్తారని ఈ దశ మానవ జీవితంలో అత్యంత కీలకమైందని పలు విషయాలపై మరియు బాల్య వివాహాలపై అవగాహన కల్పించారు. మే 1వ తేదీ నుండి జూన్ 9వ తేదీ వరకు ప్రతి శుక్రవారం మరియు ప్రతి మంగళవారం ఈ కార్యక్రమాలు అంగన్వాడీ కేంద్రాలలో నిర్వహించడం జరుగుతుందని జిల్లా బాలల సంరక్షణ అధికారి తెలిపారు. అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీశైలక్షేత్రంలో లక్ష కుంకుమార్చన

**శ్రీశైలంప్రాజెక్టు,మే01,ప్రభాతవార్త :** పౌర్ణమి సందర్భంగా శ్రీఅమ్మవారికి లక్షకుంకుమార్చన జరిపించ బడింది. ఈ లక్ష కుంకుమార్చనలో భక్తులు పరోక్ష సేవగా పాల్గొనే అవకాశం కూడా కల్పించబడింది. శుక్రవారంనాడు పలువురు భక్తులు పరోక్షసేవగా ఈ కుంకుమార్చనను జరుపుకున్నారు. ఇందులో తెలుగు రాష్ట్రాలతోపాటు కర్ణాటక, తమిళనాడు, మహారాష్ట్ర, తదితర ప్రాంతాలకు చెందిన భక్తులు పూజలను నిర్వహించుకోవడం జరిగింది. లక్షకుంకుమార్చనలో ముందుగా పూజసంకల్పం పఠించబడింది. తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలని మహగణపతిపూజను నిర్వహించడం జరిగింది. లక్షకుంకుమార్చన జరిపించబడింది. కాగా మంగళకరమైన ద్రవ్యాలలో కుంకుమకు ఎంతో ప్రాధాన్యం ఉందని, ఈ కుంకుమ ద్రవ్యముతో అమ్మవారిని అర్పించడం విశేష ఫలదాయకమని పండితులు పేర్కంటున్నారు. కాగా శ్రీశైలక్షేత్రానికి స్వయంగా విచ్చేయలేని భక్తులు వారి గోత్రనామా లతో ఆయా ఆర్జితసేవలను పరోక్షంగా జరిపించుకునేందుకువీలుగా దేవస్థానం ఈ ఆర్జితపరోక్షసేవను నిర్వహిస్తోంది. ఈ పరోక్షసేవకు భక్తులు ఆన్‌లైన్ ద్వారా రూ.1,116/-లను సేవారుసుముగా చెల్లించాల్సి ఉంటుంది. భక్తులు సేవారుసుమును డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ.శ్రీశైలదేవస్థానం.ఓఆర్‌జి లేదా ఏపి టెంపుల్స్. ఓపి.గోఓవి.ఇన్ ద్వారా చెల్లింపు చేయవచ్చు.ఇతర వివరములకు దేవస్థానం సమాచార కే ంద్రం పోన్ నెంబర్లు 8333901351/52/53 లను సంప్రదించవచ్చును.

## లక్ష్మీకాంతరెడ్డి మరణం బాధకరం..



**జంపాపురం(కోసిగి), మే 1, ప్రభాతవార్త :** కోసిగి మండలంలోని జంపాపురం గ్రామ వైకాపా యువ నాయకులు చూడి లక్ష్మీకాంతరెడ్డి మరణం బాధకరమని వైకాపా రాష్ట్ర నాయకులు వై.ప్రదీప్‌రెడ్డి, జిల్లా నాయకులు మురళీమోహన్‌రెడ్డిలు సంతాపం వ్యక్తం చేసారు.. గత కొని ౧ రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ లక్ష్మీకాంతరెడ్డి(38) శుక్రవారం తెల్లవారుజామున మృతి చెందాడు.. లక్ష్మీకాంతరెడ్డి మృతి చెందిన విషయంను తెలుసుకున్న నాయకులు ప్రదీప్‌రెడ్డి, మురళీమోహన్‌రెడ్డిలు వేర్వేరుగా జంపాపురం చేరుకుని పార్థీవదేహాన్ని సందర్శించి తమ సంతాపాన్ని ప్రకటించారు.. అనంతరం పార్థీవదేహంపై పూలమాలలు వేసి నివాళ్లలర్పించారు.. మృతి చెందిన లక్ష్మీకాంతరెడ్డి భార్య శశికళను సంతానంను వారు ఓదార్చారు.. లక్ష్మీకాంతరెడ్డి మృతి చెందడం తమకు బాధకరమని, అలాగే మంత్రాలయం ఎంఎల్ఏ బాలనాగిరెడ్డి, ధరణీధర్‌రెడ్డిలు కూడా ఈయన మృతి పట్ల సంతాపం ప్రకటించినట్లు తెలిపారు.. అనంతరం మృతుడి అన్న కాంట్రాక్టర్ బసిరెడ్డిని పరమార్శించి ఓదార్చారు.. వీరితో పాటు ఎంపీపీ లవకుశ ఈరన్న, మాజీ ఎంపీపీ నాడుగేని భీమక్క, వందగల్లు లక్ష్మయ్య, నాడుగేని నాగరాజు, తదితరులు సంతాపం తెలిపారు..

## ఘనంగా టోపీ మారెమ్మవ్వ రథోత్సవం



**హాలహర్వి, మే 01, ప్రభాతవార్త;** మండలంలోని అమృతాపురం సమీపంలో వెలిసిన శ్రీ టోపీ మారెమ్మవ్వ రథోత్సవ ఉత్సవాలు శుక్రవారం ఘనంగా జరిగాయి. ఉత్సవాల సందర్భంగా అమ్మవారికి ఆకుపూజలు, పంచామృతాభిషేకం, గణపతిపూజ తదితర విశేష పూజలు నిర్వహించారు. సాయంత్రం నందికోలు, కోలాట తదితర సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. అమ్మవారికి కుంభోత్సవం, మంగళహారతులు తదితర ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ పూజారులు అమ్మవారి ఉత్సవమూర్తులను పల్లకిలో ఉంచి ఊరేగించారు. అనంతరం ఉత్సవమూర్తులను రథంపై ప్రతిష్టించారు. భక్తుల జయ జయ ధ్వనుల మధ్య అమ్మవారి రథ చక్రాలు ముందుకు కదిలాయి. ఎదురు బసవన్నగుడి వరకు రథాన్ని లాగారు. ఉత్సవాల సందర్భంగా చుట్టు పక్కల గ్రామాల నుంచి భారీగా ప్రజలు తరలివచ్చారు. ఉత్సవాల్లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా హాలహర్వి ఎస్ఐ ఈశ్వరరావు బందోబస్తు నిర్వహించారు. చింతకుంట సొసైటీ ఛైర్మన్ ప్రకాష్, మాజీ ఎంపీటీసీ లింగప్ప, గ్రామపెద్దలు దిబ్బలింగ, పూజారి మల్లన్న, యల్లప్ప పాల్గొన్నారు.

## మే డే స్ఫూర్తితో కార్మిక చట్టాలను కాపాడుకుందాం



**గడివేముల, మే 01, ప్రభాతవార్త;** మే డే స్ఫూర్తితో కార్మిక చట్టాలను కాపాడుకుందామని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఎం.నరసింహానాయక్, ఆశావర్కర్ నాయకురాలు చెన్నమ్మ, ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు బాలు అన్నారు. శుక్రవారం 140వ మే డే వేడుకలను గడివేముల కేంద్రంలో కె.సామన్న అధ్యక్షతన సీఐటీయూ జెండాను వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఎం.నరసింహా నాయక్ ఆవిష్కరించారు. వారు మాట్లాడారు. ఆటో కార్మిక సంఘం నాయకులు రాజు, గోకార్‌సా, చెన్నారెడ్డి, బాలమద్దిలేటి, రమణ, స్వామిదాస్, ఆశావర్కర్ల సంఘం నాయకురాలు ఆశాబి పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వంలోనే సంక్షేమానికి పెద్దపీట



**హాలహర్వి, మే 01, ప్రభాతవార్త;** కూటమి ప్రభుత్వంలోనే ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నారని ఆలూరు టీడీపీ ఇన్‌చార్జి వైకుంఠం జ్యోతి పేర్కొన్నారు. మండలకేంద్రమైన హాలహర్విలో శుక్రవారం చేపట్టిన పింఛన్ల పంపిణీ కార్యక్రమానికి ఆమె హాజరయ్యారు. ఇంటింటికి తిరిగి పింఛన్లు పంపిణీ చేశారు. ఆమె మాట్లాడుతూ పేద, మధ్యతరగతి ప్రజలకు సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టడంతో పాటు రాష్ట్రాన్ని పారిశ్రామికంగా అభివృద్ధిచెందిన ఘనత సీఎం చంద్రబాబుకే దక్కుతుందని కొనియాడారు. టీడీపీ రాష్ట్ర కార్యవర్గ కార్యదర్శి వైకుంఠం శివప్రసాద్, టీడీపీ మండల కన్వీనర్ శ్రీధర్, మాజీ టీడీపీ మండల కన్వీనర్ సుధాకర్, చింతకుంట సొసైటీ చైర్మన్ ప్రకాష్, టీడీపీ మండల క్లస్టర్ ఇన్‌చార్జి ప్రహ్లాదరెడ్డి, మాజీ ఎంపీటీసీ ఉమాకాంత్‌స్వామి, టీడీపీ నాయకులు కమలాకర్, వలి, వెంకటేష్, మారుతి పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ భరోసా ఫింఛన్ల పంపిణీ



**కోడుమూరు,మే 1, ప్రభాతవార్త :** కోడుమూరు మండలంలో ఆయా గ్రామాలల్లో శుక్రవారం ఉదయం 6.00 గంటల నుంచే మండల స్థాయి అధికార బృందం ఫింఛన్ల దారులకు ఎన్టీఆర్ భరోసా ఫింఛన్లు సొమ్మును అందజేశారు. నేడు ప్రపంచ కార్మిక దినోత్సవ రోజు సెలవు దినంగా ఉన్నప్పటికీ ఫింఛన్ల దారులు ఎలాంటి ఇబ్బందులకు తలెత్తకుండా సెలవు రోజుగా ప్రభుత్వం పనిదినంగా బావించి ఫింఛన్ల దారులకు ఫింఛన్ సొమ్మును అందజేయడంతో ఫింఛన్‌దార్లు కూటమి ప్రభుత్వంపై హర్షం వ్యక్తం చేశారు. కోడుమూరు పట్టణంలో కూడా ఆయా కాలనీలల్లో 229 బూత్‌లో ఫింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానిక మాల కాలనీల్లో జిల్లా మాల మహానాడు అధ్యక్షులు మునిస్వామి పంచాయతీ సచివాలయ అధికారులతో కలిసి ఫింఛన్ల దారులకు ప్రభుత్వం అందించే సొమ్మును అందజేశారు.

## కూటమి ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేయడంలో విఫలం



**ఆదోనిలీగల్, మే 01, ప్రభాతవార్త;** కూటమి ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేయడంలో విఫలమయ్యిందని ఆదోని అసెంబ్లీ పరిశీలకులు పురుషోత్తంరెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి ఆదేశాల మేరకు డిజిటల్ మేనేజర్ కమిటీ మెంబర్స్, టౌన్ కమిటీ ముఖ్య నేతలతో ఆదోని అసెంబ్లీ పరిశీలకలు పురుషోత్తంరెడ్డి సమావేశమై మాట్లాడారు. గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో ప్రజలకు సక్రమంగా సంక్షేమ పథకాలు అందేవన్నారు. నేడు కూటమి ప్రభుత్వంలో ఆ పరిస్థితి లేదన్నారు. కూటమి ప్రభుత్వం చేస్తున్న అరాచక పాలనను ప్రజలకు తెలియజేయాలన్నారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ అభ్యర్థుల గెలుపుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ ఆదోని పట్టణాధ్యక్షులు బి.దేవా, నాయకులు అశోక్, గోవిందరాజులు, యేసుబు, బాబాఫక్రుద్దీన్, మహదేవ్, సాంబ, మణి, నాగరాజు, మహానంది, సందీప్‌యాదవ్, ఫ్రాన్సిస్, సోమేష్‌రెడ్డి, అనిల్‌కుమార్, హరీష్, మంజు, సాయికుమార్ పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న వైఎస్సార్‌సీపీ నాయకుడు



**ఆదోనిలీగల్, మే 01, ప్రభాతవార్త;** మండలంలోని పెద్దతుంబలం గ్రామంలో మైనార్టీ కాలనీలో జెండే ఖాజా అనారోగ్యంతో మృతిచెందారు. విషయం తెలుసుకున్న వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు కాంట్రాక్టర్ బసవరాజు, పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి శుక్రవారం గ్రామానికి చేరుకున్నారు. జెండే ఖాజా మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆదోని మాజీ ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి స్ఫూర్తితో బాధితా కుటుంబ సభ్యులకు రూ.5 వేలు నగదును అందించారు. బాధితా కుటుంబానికి అండగా ఉంటామని కాంట్రాక్టర్ బసవరాజు హామీ ఇచ్చారు. నివాళులు అర్పించిన వారిలో వైఎస్సార్‌సీపీ నాయకులు హారన్, మహమ్మద్, కె.చిన్నహనుమంతరెడ్డి, తాహర్, మంచాల్‌గౌస్, అల్లప్ప, టి.రామదాసు, కె.రామిరెడ్డి పాల్గొన్నారు.

## అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు అభినందన



**దేవనకొండ, మే01, ప్రభాతవార్త;** పదో తరగతి పబ్లిక్ పరీక్షా ఫలితాల్లో మండలకేంద్రమైన దేవనకొండలోని ఎఫ్ఆర్ హైస్కూల్ విద్యార్థులు మంచి ఫలితాలను సాధించారని పాఠశాల కరస్పాండెంట్ రఘునాథ్, హెచ్ఎం ఉచ్చీరప్ప తెలిపారు. ఈ మేరకు శుక్రవారం స్థానిక పాఠశాలలో విద్యార్థులను వారు అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ పాఠశాలలో షేక్ఆసియాకు 564 మార్కులు, ఎద్దు తిమోతికి 528 మార్కులు, పింజరి షఫీకి 520 మార్కులు, సబ్బు శివ మల్లికి 517 మార్లుకు, బోయ భోగ రవికి 502 మార్కులు వచ్చాయన్నారు. దేవనకొండ మండలంలో అన్ని పాఠశాలల కన్నా మెరుగైన ఫలితాలు సాధించారన్నారు. ఈ సమావేశంలో పాఠశాల ఉపాధ్యాయులు శ్రావణి, లక్ష్మీదేవి, స్రవంతి, రంగస్వామి, ఎస్ఎండీ బాషా, షబానా, సువర్ణ తదితరులు విద్యార్థులను అభినందించారు.

## దేవనకొండ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ బాధ్యతల స్వీకరణ



**దేవనకొండ, మే 01, ప్రభాతవార్త;** దేవనకొండ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ (పరిపాలన అధికారి)గా జ్యోతిరేఖ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఈమె సీనియర్ స్టెనో నుంచి పదోన్నతిపై ఏవోగా దేవనకొండ మండల ప్రజా పరిషత్‌కు వచ్చారు. ఈ సంద్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి తనవంతు బాధ్యతగా పనిచేస్తానని తెలిపారు.

## పేదలకు నెలనెల రూ 2వేల మందులపంపినీ ప్రారంభము



**నంద్యాల, మే 1, ప్రభాతవార్తప్రతినిది :** పట్టణంలోని నూనెపల్లె కరెంటు అపీసు ఎదురుగా ఉన్న ప్రముఖ వ్యాపారవేత్త సామాజక వేత్త గోళ్ల రాజేష్ కార్యాలయంలో నిరుపేదల మద్య తరగతి ప్రజలకు నెల నెల పంపినీ చేసే 2వేల రూపాయల మందులను శుక్రవారము అయన ప్రతినిది నూరుభాష అందించారు. ఈసందర్భముగా అయన మాట్లాడుతూ నంద్యాల నియోజక వర్గంలో ఇప్పటికే గడిచిన ఏడు నెలలు నుండి నంద్యాల వాసి గోళ్ల రాజేష్ అదేశాలతో కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. ఎవరు ఎంత సంపాదించిన నేను నా కుటుంబము అని అలోచించేవారు ఎక్కువున్నారు ఈ కాలంలో కాని ఎదుటి వ్యక్తి కోసం వారి కష్టాలను అర్ధము చేసుకుని వారికి సహాయం చేస్తున్న విషయంలో గోళ్ల రాజేష్ ముందు వరుసలో ఉంటారన్నారు. గతంలో దీర్ఘకాలిక వ్యాదులతో ఇబ్బంది పడుతూ మందుల కొనుగోలుకై ఇబ్బంది పడుతున్న పేద మద్యతరగతి ప్రజలకు ప్రతి ఒక్కరికిరూ 2000 ప్రకరాము మూడు విడతలుగా ఇచ్చామని కానీ అందులోకొన్నిరకాలుగా ప్రజలకు అక్షరాశ్యత లేక పోవడముతో వయస్సు ఎక్కువగా ఉండటము వల్ల వారికిచ్చిన చెక్కులను బ్యాంకులో మార్చుకునేందుకు ఇబ్బంది పడుతున్నవిషయాన్ని రాజేష్ అన్న దృష్టికి రావడము వల్ల ప్రజలు ఇబ్బంది పడకూడదని సదుద్దేశ్యంలో వారికి ఏవైతే అవసరమైన మందులు కోనుగోలు చేసేకునేందుకు నేరుగా మందుల షాపు వెళ్లి వారికి సంబందించి చీటి చూపిస్తే మందుల ఇచ్చేవిదముగా ఏర్పాట్లు చేశామన్నారు.

## పగిడ్యాల మండలంలో ఘనంగా మేడే

**పగిడ్యాల, మే 1, ప్రభాతవార్త :** పగిడ్యాల మండలంలో శుక్రవారం మేడే సందర్భంగా సిపిఎం, సిపిఐ అధ్వర్యంలో మేడే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రాతకోటలో సిపిఐ మండల కన్వీనర్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి ఎర్రజెండాను ఎగురవేశారు. అదేవిధంగా మండలంలోని నెహ్రూనగర్‌లో సిపిఎం మండల కన్వీనర్ పిక్కిర్‌సాహెబ్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి ఎర్రజెండాను ఎగుర వేశారు. మేడే పోరాట చరిత్రను వివరించారు. ప్రపంచ కార్మికురాలా ఏకంకండి అని నినాదాలు చేశారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మికుల వ్యతిరేక విధానాలను తీవ్రంగా ఖడించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం, సిపిఐ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎన్‌టిఆర్ భరోసా పెన్షన్ 88.48 పంపిణీ - ఎంపిడిఓ



**పగిడ్యాల, మే 1,ప్రభాతవార్త:** పగిడ్యాల మండలంలో ఎన్‌టిఆర్ భరోసా పెన్షన్ 88.48పంపిణీ చేసినట్లు ఎంపిడిఓ శ్రీమతి సుమిత్రమ్మ తెలిపారు. శుక్రవారం ఎంపిడిఓ మాట్లాడుతూ మండలంలోని 8గ్రామపంచాయతీలు 10గ్రామసచివాలయాల పరిధిలో వృద్దులు, వితంతువులు, మత్స్యకారులు, వికలాంగులు, గీతకార్మికులు, డప్పుకళాకారులు, చర్మకారులు, కళాకారులు, మొత్తం 4748మంది పెన్షన్ దారులున్నారన్నారు.వారికి ఇంటింటికి వెళ్లి పంపిణీ చేయడం జరుగు తుందనీ అయితే 4201మందికి ఎన్‌టిఆర్ భరోసా పెన్షన్లు సిబ్బంది పంపిణీ చేయడం జరిగిందనీ, మిగిలినవారికికూడాను పెన్షన్లు పంపిణీచేయడం జరుగుతుందనీ ఎంపిడిఓ సుమిత్రమ్మ తెలిపారు.

## ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఫీజు రాయితీ



**మద్దికెర, మే 01, ప్రభాతవార్త;** మద్దికెర మండలంలోని శ్రీ విద్యాసాయి విద్యా సంస్థ 2026 సంవత్సరంలో పదో తరగతి ఫలితాల్లో ప్రతిభచాటిన విద్యార్థులకు ఫీజు రాయితీ సౌకర్యం కల్పించింది. 570కి పైగా మార్కులు సాధించిన విద్యార్థులకు ఇంటర్‌లో వంద శాతం ఫీజు రాయితీ ఇవ్వడం జరుగుతుందని విద్యాసంస్థల కరస్పాండెంట్ యజ్ఞం మాధవ్, ప్రిన్సిపాల్ సునీత తెలిపారు. శుక్రవారం వారు మాట్లాడుతూ 550 మార్కులకు పైగా సాధించిన విద్యార్థులకు 50 శాతం రాయితీ, 500 పైన మార్కులు వచ్చిన విద్యార్థులకు 25 శాతం రాయితీ ఇవ్వడం జరుగుతుందన్నారు. విద్య ద్వారానే విద్యార్థుల భవిష్యత్ మారుతుందని, కనుక ఫీజులు రాయితీ ప్రకటించడం జరిగిందన్నారు.

## మద్దికెరలో కవల పిల్లలకు పదిలో సమాన మార్కులు



**మద్దికెర, మే 01, ప్రభాతవార్త;** మండలకేంద్రమైన మద్దికెరకు చెందిన కోలీ మధుసూదన్, కోలి జయశ్రీ ఇద్దరూ కవల పిల్లలకు జన్మనిచ్చారు. పదో తరగతి ఫలితాల్లో సాయిప్రణీత్, సాయిప్రాచీత్ ఇద్దరి కవలలకు 585 మార్కులు రావడం గమనార్హం. ఇద్దరికీ ఒకే విధమైన మార్కులు రావడం అరుదు. ఇద్దరికీ సమాన మార్కులు రావడంతో ఉపాధ్యాయులు, గ్రామ ప్రజలు, స్నేహితులు హర్షం వ్యక్తం చేశారు. భవిష్యత్‌లో అత్యున్నత స్థానానికి ఇద్దరూ ఎదగాలని ఉపాధ్యాయులు సూచించారు. ఐఏఎస్ సాధించి ప్రజలకు సేవ చేస్తామని విద్యార్థులు తెలిపారు.

## వైభవంగా శ్రీ విజయదుర్గాదేవి మహా రథోత్సవం



**మంత్రాలయం, మే 01, ప్రభాతవార్త;** మండల పరిధి లోని మాధవరం, రచ్చుమర్రి గ్రామాల మధ్య వెలిసిన శ్రీ విజయదుర్గాదేవి మహా రథోత్సవ వేడుకలు శుక్ర వారం అంగరంగ వైభవంగా జరిగాయి. రెండు గ్రామాల పెద్దలు, భక్తుల ఆధ్వర్యంలో ఈ ఉత్సవం జరిగింది. ఉదయం నుంచి అమ్మవారికి కుంకుమార్చన, తులసిపూజ, మహా మంగళహారతి తదితర పూజలు నిర్వహించారు.సాయంత్రం అశేష భక్తుల మధ్య మహా రథోత్సవం నిర్వహించారు. మంగళ వాయిద్యాలు, మేళ తాళాల మధ్య అమ్మవారిని ఊరేగించి మొక్కులు తీర్చుకున్నారు. తరలివచ్చిన భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా మాధవరం పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

## ప్రేమకు ప్రతీకగా క్రైస్తవ సోదరులు

– మంత్రాలయం ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి



**మంత్రాలయం, మే 01, ప్రభాతవార్త;** నిజమైన నిస్వార్థ ప్రేమకు ప్రతీకగా క్రైస్తవ సోదరులు ఉంటారని మంత్రాలయం ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని 52 -బసాపురం గ్రామంలో లివింగ్ మినిస్ట్రీస్ వ్యవ స్థాపకులు సామేలు అయ్యగారి ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన లివింగ్ మినిస్ట్రీస్ చర్చిని ఎమ్మెల్యే ప్రారంభించారు. ముందుగా వైసీపీ మండల అధ్యక్షులు గురెడ్డి భీంరెడ్డి క్రైస్తవ సోదరులు, యవ్వనస్తులు, స్త్రీల ఆధ్వర్యంలో ఘనంగా స్వాగతం పలికారు. ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి, రిబ్బన్ కత్తిరించి చర్చిని ప్రారంభం చేశారు. ఎమ్మెల్యేను శాలువా, పూలబొకేతో ఘనంగా సన్మానించారు. ఈ ప్రారంభోత్సవానికి తరలివచ్చిన వారికి లివింగ్ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో ఉచితంగా అన్నదానం ఏర్పాటు చేశారు. గ్రామ సర్పంచ్ రాఘవరెడ్డి, అధిక సంఖ్యలో క్రైస్తవ సోదరులు పాల్గొన్నారు.

## జొన్నల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే గిత్తా



**పాములపాడు, మే 1, ప్రభాతవార్తః**

పాములపాడు మండలం చెలిమిల్ల గ్రామంలో సివిల్ సప్లయి ఆధ్వర్యంలో జొన్నల కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిధిగా నందికోట్కూరు ఎమ్మెల్యే గిత్తా జయసూర్య, సివిల్ సప్లయి డైరెక్టర్ మహేష్ నాయుడులు హాజరయి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రైతులకు మద్దతు ధర ప్రకటించి జొన్నలు క్వింటాకు రూ.3,699ల చొప్పున ప్రభుత్వం కొనుగోలు చేయడం జరుగుతుందని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. డిఆర్‌డిఏ పీడీ శ్రీధర్‌రెడ్డి, ఎంపీడివో చంద్రశేఖర్, ఏవో మహేశ్వర్‌రెడ్డి, ఏసీ పుల్లయ్య, డిప్యూటి ఎంపీడివో తిరుపాలు, ఏపీఎం ఉమామహేశ్వరీ, సొసైటి ఛైర్మన్ గోవిందు, నాయకులు శంకర్‌రెడ్డి, ఆది నాయరణ, బాబురెడ్డి, వెంకటేశ్వర్‌రెడ్డి,మధు కృష్ణ, శివానందరెడ్డి వివిధ గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

## కార్మిక చట్టాలను కాపాడుకుందాం

**కొత్తపల్లి, మే 1, ప్రభాతవార్తః** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నుండి మే డే స్ఫూర్తితో ఐక్యపోరాటాల ద్వారా కార్మిక చట్టాలను కాపాడుకుందామని సిఐటియు మండల కార్యదర్శి కే దినేష్, ఏపీ అంగన్‌వాడీ వర్కర్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు ఎన్ హరిత, హమాలి యూనియన్ నాయకులు పి శేఖర్‌లు పిలుపునిచ్చారు. ఈసందర్భంగా 140 మే డే మండల కేంద్రం కొత్తపల్లిలో సిపిఎం మండల కార్యదర్శి స్వాములు అవిష్కరించారు. ఈసదర్భంగా వారు మాట్లాడుతూ కార్మికులను బానిసలుగా మారుస్తు పెట్టుబడిదారుల లాభాల కోసం కేంద్ర ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను నాలుగు లెబర్ కోడ్‌లను తెచ్చిందన్నారు. ఈదుర్మార్గమైన చట్టాలకు వ్యతిరేకంగా కార్మికవర్గం ఐక్యపోరాటాలకు సిద్ధం కావాలన్నారు. పోరాటాల ద్వారా 8 గంటల విధానాన్ని సాధించుకుంటే నేటి పాలకులు పనిగంటలను పెంచి కార్మికులను బానిసలుగా మారుస్తుందన్నారు. కార్మికులకు ఎలాంటి చట్టాలు లేకపోవడంతో వారి జీవితాలు దుర్భరంగా మారాయన్నారు. రైతాంగానికి రక్షణగా ఉన్న చట్టాలను నిర్వీర్యం చేస్తున్నారని ఆరోపించారు. ఈకార్యక్రమంలో గ్రామసేవల సంఘం మండల అధ్యక్షుడు రవి, సీపీఎం నాయకులు యేసన్న తదితరులు పాల్గొన్నారు.

# పోలీసులను అడ్డుపెట్టుకుని అక్రమ కేసులు..



**నంద్యాల, మే 1,ప్రభాతవార్తప్రతినిధి :** ఏపిలో కూటిమి ప్రభుత్వ ప్రతిపక్ష వైసిపి నాయకులను సోషల్ మీడియా క్యార్యకర్తలను లక్ష్యంగా చేసుకుని అక్రమకేసులతో వేదిస్తోందని మాజీ మంత్రి అంబటిరాంబాబు తీవ్రస్థాయిలో విమర్శించారు. పోలీసు యంత్రాంగాన్ని ప్రభుత్వం తన రాజకీయల అవసరాలకు వాడుకుంటుదని మండిపడ్డారు. శుక్రవారము నంద్యాల మాజీ యంయల్ఏ శిల్పారవిచంద్రకిశోరురెడ్డి గృహంలో ఏర్పాటు చేసిన మీడియా సమవేషములో ఏపి రాజకీయ ప్రస్తుత పరిస్థితులు ప్రభుత్వం అనుసరిస్తున్న తీరుపైమాజీ మంత్రి అంబటి రాంబాబు చేసి విమర్శలు సంచలనముగా మారాయి. మాజీ మంత్రి అంబటి రాంబాబు మాట్లాడుతూ జనవరి 31వ తేదిన జరిగిన ఒకట ఘనటపై తనపై ఏకంగా 32 కసులు నమోదు చేశారని తాజాగా పులివెందుల వేంపల్లిలో మరిన్ని కేసులు పెట్టారని అంబటి తెలిపారు. వైసిపి మీడియా ఇంచార్జి పూడి శ్రీహరివిజయంలో కోర్టు బెయిల్ ఇచ్చిన మళ్లి ఇతర ప్రాంతాల్లో అరెస్టులు చూపిస్తూ మానక హింసకు గురిచేస్తున్నారని అరోపించారు. ప్రభుత్వాలు శాశ్వతము కాదు పోలీసు అదికారులు కొందరు రాజకీయల నాయకులకు అనుకూలంగా వ్యవహరించడము పరికాదు.అని అయన పోలీసులను హెచ్చరించారు. భవిషత్తులో వైసిపి అదికారంలోకి వస్తుందని అప్పుడు చట్టపరమైన పరిమాణాలు ఉంటాయని సూచించారు. రాష్ట్రంలో లా అండ్ అర్డర్ పూర్తిగా దెబ్బతిన్నదని జర్నలిస్టులపై దాడులు హత్యం జరుగుతున్న పట్టించుకోని ప్రభుత్వం ప్రతిపక్షలపై కక్ష సాదింపునకే ప్రదాన్యత ఇస్తోందని దుయ్యపట్టారు. రాష్ట్రంలో శాంతి భద్రతల వైపల్యమొ చెందిందన్నారు. రాష్ట్రంలో నెలకొన్న ఇందన కొరతకు చంద్రబాబు లోకేష్ తీసుకున్న నిర్ణయాలే కారణమని అంబటి విమర్శించారు. హోల్‌సేల్ వ్యాపారులకు కాంట్రక్టర్లకు రీటైల్ బంకుల్లో ఇందనం ఇవ్వాలని ప్రభుత్వం జివో ఇవ్వడము వల్లె సాదాంణ ప్రజలకు కొరత ఏర్పడిందని అన్నారు. ఈ జివోను కేంద్ర ప్రభుత్వం కూడా తప్పుబట్టిందని కేవలము కాంట్రాక్టర్లకు మేలు చేసేందుకే ప్రభుత్వం ఇలాంటి నిర్ణయాలు తీసుకుందని అరోపించారు. చంకదబాబు నాయుడు లేద నారాలోకేష్ జన్మలో అమరావతి పూర్తికాదని ఎన్ని జన్మలేత్తిన అది సాద్యముకాని పని అమరావతి పేరుతో జరుగుతున్న దోపిడిని ప్రజలు గమరిస్తున్నారని అమరావతి రజదాని నిర్మాణంపై అంబటి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఎన్నికల సమయంలో ప్రజలను దేవుళ్లుగా కొలిచే వరు గెలిచిన తర్వాత కాంట్రాక్టర్ల ప్రయోజనాలకే పెద్దపీట వేస్తున్నారని విమర్శించారు ఇప్పటికైనా కక్ష సాదింపు చర్యలు మానుకుని రాష్ట్రం అబివృద్దిపై దృష్టి సారించాలని అయన హితవు పలికారు.

# జాతీయ రహదారుల పెండింగ్ క్లెయిమ్స్ త్వరగా పరిష్కారానికి కలెక్టర్ ఆదేశాలు

**: ఐదు జాతీయ రహదారి ప్రాజెక్టుల పురోగతిపై కలెక్టర్ సమీక్ష : క్లెయిమ్స్ పరిష్కారంతో పనులు వేగవంతం చేయాలి : జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**



**నంద్యాల,మే 1,ప్రభాతవార్త ప్రతినిధి:** జిల్లా కొనసాగుతున్న జాతీయ రహాదారి ప్రాజెక్టులకు సంభంధించిన పెండింగ్ క్లెయిమ్స్ ను త్వరితగతిన పరిష్కారించేందుకు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి గణియా సంభంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ చాంబర్‌లో జాతీయ రహాదారుల క్లెయిమ్స్ పురోగతిపై సంభంధజత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతు జాతీయ రహాదారుల అభివృద్ది పనులు వేగవంతంగా కొనసాగేందుకు పెండింగ్ క్లెయిమ్స్ క్లియర్ చేయడం అత్యంత కీలకమని ఆమె పేర్కొన్నారు. జిల్లాలో అమలు అవుతున్న ఐదు జాతీయ రహాదారి ప్రాజెక్టులకు సంభంధించి ఇంకా పరిష్కారం పొందని క్లెయిమ్స్‌ను సంభంధిత మండల కార్యాలయాల నుండి వెంటనే సేకరించి పరిశీలనకు పంపించాలని సూపరింటెండెంట్ ను కలెక్టర్ ఆదేశించారు. ముఖ్యంగా 340సి, 167కే ప్యాకేజీ,1,4, అలాగే 340బి, 440 ప్రాజెక్టులకు సంభంధించిన క్లెయిమ్స్‌పై ప్రత్యేక దృష్టిసారించాలని తెలిపారు. జిల్లాలో మొత్తం ఐదు జాతీయ రహాదారి ప్రాజెక్టులు అమలులో ఉండగా వాటి మొత్తం పొడవు 234.72 కి.లో.మీటర్లు, విస్తీర్ణం 1847.64 ఎకరాలు ఉందని తెలిపారు. ఇప్పటి వరకు సుమారు 212.28 కిలో మీటర్ల మేర భూసేకరణ, నిర్మాణ సంభంధిత అడ్డంకులు తొలగించబడి నట్లు వెల్లడించారు. మిగిలిన భాగాల్లో కూడా సమస్యలను త్వరితగతిన పరిష్కారించి పనులు నిరంతరాయంగా కొనసాగేందుకు అధికారులు కృషి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రాజెక్టుల అమలులో ఎలాంటి జాప్యం జరగకుండా ప్రతి దశలో సమన్వయం పెంచుకొని ప్రజలకు న్యాయం జరిగేలా పారదర్శకంగా క్లెయిమ్స్ పరిష్కారించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ రాము నాయక్, సూపరింటెండెంట్ అనిత పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణి చేసిన ఎమ్మెల్యే..



**పాములపాడు, మే 1, ప్రభాతవార్తః** పాములపాడు మండలం చెలిమిల్ల గ్రామంలో ఎమ్మెల్యే గిత్తా జయసూర్య ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణి చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన మాట ప్రకారం పెన్షన్లు పెంచి ఇవ్వడం జరిగిందని తద్వారా కుటుంబాలకు పెన్షన్ భరోసాగా నిలిచిందన్నారు. ముఖ్యమంత్రిని ప్రజలు ఆశీర్వాదించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీడివో చంద్రశేఖర్, సొసైటి చైర్మన్ గోవిందు, టీడీపీ నాయకులు శంకర్‌రెడ్డి, వెంకటేశ్వర్‌రెడ్డి, బాబురెడ్డి, ఆదినారయణ, ప్రసాద్, బాలమల్లేశ్వర్‌రెడ్డి, రాము, మోహన్‌గౌడ్, భీమా శేఖర్, నాగలక్ష్మిరెడ్డి వివిధ గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

# నీట్ పరీక్షలకు కలెక్టరేట్‌లో.. హెల్ప్ డెస్క్..

**: మే 3న జరిగే నీట్ యూజీ2026 పరీక్షకు ఏర్పాట్లు పూర్తి..**



**కర్నూలు, మే 01, ప్రభాతవార్త :** మే 3వ తేదీన నిర్వహించనున్న నీట్ యూజీ2026 ప్రవేశ పరీక్షకు సంబంధించి విద్యార్థులు, తల్లిదండ్రుల సౌకర్యార్థం కర్నూలు జిల్లా కలెక్టరేట్‌లో ప్రత్యేక హెల్ప్ డెస్క్‌ను ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి తెలిపారు. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ ఆధ్వర్యంలో ఆదివారం జరిగే నీట్ పరీక్ష మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహించబడుతుందని పేర్కొన్నారు. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు, వారి తల్లిదండ్రులు పరీక్షా కేంద్రాలు, సమయాలు లేదా ఇతర అంశాలపై ఎలాంటి సందేహాలు ఉన్నా ఈ హెల్ప్ డెస్క్ ద్వారా నివృత్తి చేసుకోవచ్చన్నారు. హెల్ప్ డెస్క్ ల్యాండ్‌లైన్ నంబర్ 08518277305గా నిర్ణయించినట్లు తెలిపారు. పరీక్షార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని, ఎలాంటి ఆందోళనకు గురికాకుండా పరీక్షా కేంద్రాలకు సకాలంలో చేరుకోవాలని కలెక్టర్ సూచించారు.

# శ్మశానానికి రోడ్డు పనులు ప్రారంభించాలి..!

**- రోడ్డు నిర్మాణానికి రూ.45 లక్షలు మంజూరు చేసిన ప్రభుత్వం**
**- రెవెన్యూ అధికారుల స్థలాన్ని క్లియర్ చేయాలి**
**- సబ్‌కలెక్టర్ అజయ్‌కుమార్**



**మంత్రాలయం, మే 01, ప్రభాతవార్త;** మండల పరిధిలోని చెట్నహల్లి గ్రామంలో శ్మశానం రోడ్డు నిర్మాణానికి ప్రభుత్వం నిధులు మంజూరు చేసినందున అధికారులు శ్మశానానికి రోడ్డు నిర్మాణం చేపట్టాలని సబ్‌కలెక్టర్ అజయ్‌కుమార్ అన్నారు. శుక్రవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో అన్ని డిపార్ట్‌మెంట్ అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. రెవెన్యూ, పంచాయతీరాజ్, ఎన్‌ఆర్‌ఈజీఎస్ అధికారులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలోని ప్రధాన రహదారి నుంచి నది వద్ద ఉన్న శ్మశానం వరకు సుమారు 1.8 కి.మీ. వరకు సీసీ రోడ్డు నిర్మాణానికి రూ.45 లక్షలు ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. రోడ్డుకు ఇరువైపులా ముళ్లకంపలు ఉండడంతో ఈ ముళ్లకంపలను తొలగించాలని కోరారు. కావునా త్వరితగతిన పనులు ప్రారంభించాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రమాదేవి, డీటీ శశిశేఖర్, మండల సర్వేయర్ అశోక్, ఎంపీడీఓ నూర్జహాన్, డిప్యూటీ ఎంపీడీఓ ఉపేంద్రరెడ్డి, వీఆర్వో భీమయ్య తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛత ర్యాంకుకు సహకరించండి

**: నగరపాలక కమిషనర్**

**కర్నూలు మున్సిపల్, మే 1, ప్రభాతవార్తః** కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న స్వచ్ఛ సర్వేక్షన్ 2025-26 కార్యక్రమంలో భాగంగా ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పబ్లిక్ ఫీడ్‌బ్యాక్ సేకరణకు నగర ప్రజలు సహకరించాలని నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు పేర్కొన్నారు. శుక్రవారం ఆయన క్యాంపు కార్యాలయంలో సామాజిక మాధ్యమాల ప్రభావితులతో సమావేశం నిర్వహంచారు. ఈసందర ్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరపారిశుద్ధ్య సిబ్బంది పనితీరు చెత్తసేకరణ వీధుల శుభ్రత, ప్రజా మరుగుదొడ్ల నిర్వహణ, వ్యర్థాల వేర్వేరు సేకరణ వంటి అంశాలపై ప్రజలు తమ అభిప్రాయాలను తెలియజేయాలన్నారు. ప్రజల భాగస్వామ్యంతోనే నగరం మరింత పరిశుభ్రంగా మారుతుందని ప్రతిపౌరుడు బాధ్యతగా స్పందించి పబ్లిక్ ఫీడ్‌బ్యాక్ ఇవ్వాలని కమిషనర్ సూచించారు.

# కేసు షీట్ల నిర్వహణలో అప్రమత్తంగా ఉండాలి

**- స్టాఫ్ నర్సులకు సూచనలు**



**కర్నూలు హాస్పిటల్, మే 1, ప్రభాతవార్త :** కర్నూలు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో స్టాఫ్ నర్సులతో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె. వెంకటేశ్వర్లు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రోగుల రికార్డుల నిర్వహణ, ప్రభుత్వ ఫీడ్‌బ్యాక్ విధానం పై కీలక మార్గదర్శకాలు అందించారు. రోగి ఆసుపత్రికి వచ్చిన సమయం నుంచి డిశ్చార్జ్ అయ్యే వరకు ప్రతి వివరాన్ని కేసు షీట్‌లో క్షుణ్ణంగా నమోదు చేయాలని ఆయన సూచించారు. రోగి చేరిన పరిస్థితి, అందించిన చికిత్స, నిర్వహించిన పరీక్షలు స్పష్టంగా నమోదు చేయడం అత్యంత అవసరమని తెలిపారు. డిశ్చార్జ్ అనంతరం ప్రభుత్వం తరఫున రోగులకు ఫీడ్‌బ్యాక్ కాల్స్ వస్తాయని, వారు అందుకున్న వైద్య సేవలపై నిజాయితీగా అభిప్రాయం చెప్పేలా అవగాహన కల్పించాలని అన్నారు. వైద్య సేవల్లో పారదర్శకత పెంచేందుకు ప్రతి స్టాఫ్ నర్సు బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు. సమావేశంలో అడ్మినిస్ట్రేషన్ అధికారులు, నర్సింగ్ సూపరింటెండెంట్లు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీ ఆంజనేయ స్వామి రథోత్సవ వేడుకలు..

**: స్వామివారిని దర్శించుకున్న టిడిపి , వైసిపి నాయకులు..**



**పెద్దకడుబూరు, మే 1, ప్రభాతవార్త:** మండల పరిధిలో చిన్నకడుబూరు గ్రామంలో వెలిసిన శ్రీ ఆంజనేయ స్వామి రథోత్సవ వేడుకలు శుక్రవారం గ్రామస్తులు వైభవంగా జరుపుకున్నారు రథోత్సవ వేడుకల సందర్భంగా స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించి దేవాలయం సుందరంగా తీర్చిదిద్దారు ఉదయం నుండి భక్తులు స్వామివారికి ఆకు పూజ కుంకుమార్చన తదితర పూజలు చేసి మొక్కలు తీర్చుకున్నారు సాయంత్రం వేలాదిమంది భక్తుల మధ్య రథోత్సవాన్ని లాగారు రథోత్సవాన్ని చూడడానికి భారీ సంఖ్యలో భక్తులు హాజరయ్యారు రథోత్సవ వేడుకల సందర్భంగా ఆంజనేయస్వామిని టిడిపి ఇన్చార్జి రాఘవేంద్ర రెడ్డి సోదరుడు రామకృష్ణారెడ్డి టిడిపి రాష్ట్ర రైతు అధికార ప్రతినిధి నరవ రమాకాంత్ రెడ్డి టిడిపి మండల కన్వీనర్ బసలదొడ్డి మల్లికార్జున సీనియర్ నాయకులు ఏసేపు పెద్దకడబూరు చిన్న తుంబలం సొసైటీ చైర్మన్లు మీసేవ ఆంజనేయులు కందనాతి నరసప్ప విజయ్ కుమార్ స్థానిక టిడిపి నాయకులు మండల ఆర్గనైజింగ్ కార్యదర్శి ఎంజి నరసన్న కోసిగి మార్కెట్ డైరెక్టర్ కలగట్ల లక్ష్మన్న సీనియర్ నాయకుల దశరథరాముడు తదితరులు స్వామిని దర్శించుకున్నారు అలాగే జడ్పిటిసి సభ్యులు జాబు రాజేశ్వరి వైసీపీ సీనియర్ నాయకులు జాము మూకయ్య ఆంజనేయ వీరేష్ గ్రామ పెద్దలు ఆంజనేయ స్వామి ని దర్శించుకుని వేడుకల్లో పాల్గొన్నారు వేడుకల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్సై మారుతి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు

# పారిశుద్ధ్య మెరుగునకు పటిష్ట చర్యలు

**: త్వరలో 4 వేల డస్ట్‌బిన్‌లు కొనుగోలు : నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు**



**కర్నూలు మున్సిపల్, మే 1, ప్రభాతవార్తః** నగరంలో పారిశుద్ధ్యం మెరుగునకు పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు అన్నారు. శుక్రవారం ఆయన 10వ శానిటేషన్ డివిజన్‌లో మస్టర్ తనిఖీనిర్వహించారు. బంగారుపేట, రివర్ వ్యూ కాలనీ, కొండారెడ్డి బురుజు వద్ద పూలబజార్ తదితర ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులు పరిశీలించారు. ఈసందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ తొలిప్రాధాన్యత పారిశుద్ధ్యానికేనని, కార్మికులకు రక్షణ కిట్లు, పనిముట్ల విషయంలో ఎలాంటి రాజీ పడబోమన్నారు. త్వరలో 4 వేల డస్ట్‌బిన్‌లు వాహనాలకు చక్రాలు వంటి పారిశుద్ధ్యానికి అవసరమైన అన్ని సామాగ్రి అందుబాటులోకి తెస్తున్నామన్నారు. కార్మికులకు అయిల్, సబ్బులు, చెప్పులు వంటి హెల్త్‌కిట్లు త్వరలో అందజేస్తామని తెలిపారు. అదేవిధంగా కలెక్టరేట్, ప్రభుత్వాసుపత్రి, సి క్యాంపు ప్రాంతాల బస్‌స్టాప్‌లను కూడ పరిశీలించి ట్రాఫిక్ నియంత్రణకు అనుగుణంగా బస్టాప్‌ల అభివృద్ధిపై చర్యలకు సంబంధించి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని కమిషనర్ అదేశించారు. కార్యక్రమంలో ప్రజారోగ్య అధికారి డా.ఎం రఘు, ఎస్ఈ రమణమూర్తి, డీసీపీ వెంకటరమణ, ఎంఈలు మనోహర్‌రెడ్డి, గిరిరాజ్, డిఈఈలు కృష్ణలత, శ్రీనివాస్, ఏఈ జనార్థన్, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్లు ఉశేన్, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

# టి.డి.పితోనే గ్రామాల అభివృద్ధి సాధ్యం :ఎమ్మెల్యే కె.యి శ్యాంకుమార్..



**క్రిష్ణగిరి, మే 1, ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టితోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమని పత్తికొండ ఎమ్మెల్యే కె.యిశ్యాంకుమార్ అన్నారు. శుక్రవారం రోజు మండల పరిదిలోనిపుట్లూరు. కర్లకుంట, అమకతాడు, టి.గోకులపాడు గ్రామాల్లో పలు అభివృద్ధి పనులను ప్రారంభోత్సవం చేశారు. అనంతరం ఎన్టీఆర్ భరోసా ఫింఛన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసి న సభలలో ఆయన మాట్లాడుతూ టి.డి.పి అధికారంలోకి వచ్చిన వెంటనే సూపర్ సిక్స్ పథకాలు అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబుకే సాధ్యం అన్నారు. రాజదాని అమరావతిలో అభివృద్ది పరుగులు పెడుతుందన్నారు. గ్రామాల్లో సి.సి రోడ్లు,త్రాగునీటి డ్రై నేజీ వ్యవస్థ ఏర్పాట్లు,కూలీలకు ఉపాది పనులు అర్హత కలిగిన కలిగిన ప్రతి ఒక్కరికి ఎన్టీఆర్ భరోసా క్రింద ఫింఛన్లు పంపిణీ చేస్తున్నామన్నారు. మండలంలో హంద్రినీవా కాలువ వెంబడి ట్రస్టుగేట్లు ఏర్పాటు చేసి రైతాంగానికి సాగునీరు అందేలా ఏర్పాట్లు చేస్తు న్నామని ఆయన పెర్కోన్నారు.ఈ కార్యక్రమంలో పత్తికొండ మార్కెట్‌యార్డు ఛైర్మన్ నబి సాహెబ్, ఉప్పర సంఘం రాష్ట్ర డైరక్టర్ మాదపురం ప్రసాదు,మండల టి.డి.పి అద్యక్షుడు దామోదర్ నాయుడు, ప్రధాన కార్యదర్శి గురుస్వామి, తెలుగు యువత అధ్యక్షులు బొంతిరాళ్ల రఫీసాహెబ్, పుట్లూరు ఉప్పరి రాముడు, పుల్లన్న, రామకృష్ణ, కర్లకుంట రామకృష్ణ, జయన్నగౌడు, అమకతాడు బోయ సుధాకర్, గుమ్మకొండ వెంకటేశు, హనుమంతు, వెంకటేశు, రజాక్ తదితరులు పాల్గోన్నారు.

# ఆర్యవైశ్యుల అభివృద్ధికి శ్రీకారం.. ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి సహకారం..!

**: పట్టణంలో పొట్టి శ్రీరాములు విగ్రహ ఏర్పాటుకు కృషి..**
**: వార్త కథనానికి స్పందించి ఎమ్మెల్యేను ఆహ్వానం పలికిన ఆర్యవైశ్యులు..**
**: అన్ని సామాజిక వర్గాలకు సమన్వయం చేయడమే ఎమ్మెల్యే బుడ్డా ఆశయం..**



**ఆత్మకూరు, మే 1, ప్రభాతవార్త :** అలుపెరుగని ప్రజా నాయకత్వం కోసం పాటుపడుతూ నిరంతరం ప్రజా శ్రేయస్సు అభివృద్ధి సంక్షేమం అంటూ కూటమి ప్రభుత్వంలో ముందుకు వెళుతూ అన్ని సామాజిక వర్గాలకు సమన్వయం చేసే విధంగా పరిపాలన కొనసాగిస్తున్న శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి ఆర్యవైశ్యుల అభివృద్ధికి శ్రీకారం...! అందిస్తూ ఈనెల 4వ తేదీన ఆత్మకూరు పట్టణంలో ఎన్నో సంవత్సరాల నుంచి ఎదురుచూస్తున్న తెలుగు రాష్ట్రాలు విభజన కాకుండా ఆమరణ దీక్ష చేపట్టిన మహనీయుడు పొట్టి శ్రీరాములు విగ్రహాన్ని ఏర్పాటు చేసేందుకు అన్ని విధాలుగా శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తూ విగ్రహ ఏర్పాటుకు ఎంతో కృషి చేశారు బడుగు బలహీన వర్గాలకు అండగా నిలిచి ఆపదలో ఉన్న ప్రతి కుటుంబానికి ఆపద్బాంధవుడులా ముందుంటూ అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తున్నారు ముఖ్యంగా ఆర్యవైశ్యుల అభ్యున్నతి కోసం పాటుపడుతూ రాజకీయం ఆర్థికం అభివృద్ధి సంక్షేమంతో పాటు అన్ని రంగాలలో అభివృద్ధి చేయాలని ఆశయంతో కూటమి ప్రభుత్వం ముందుకు వెళుతుంది గత వారం పది రోజుల క్రితం వార్త జాతీయ దినపత్రికలో.. శ్రీశైలం ప్రజల్లో.. వైసిపి... అభివృద్ధిలో టిడిపి అనే కథనానికి స్పందించిన ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి సమన్వయంతో ఆర్యవైశ్యుల నాయకులతో ప్రత్యేకంగా చర్చించినట్లు విశ్వసనీయమైన సమాచారం కుల మతాలకు అతీతంగా అభివృద్ధి చేయాలనే సంకల్పంతో ప్రతి కుటుంబానికి నియోజకవర్గం పెద్ద అన్నగా ఉంటూ అందరితో కలిసి మెలిసి రాజకీయాలు కొనసాగించడం శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి కి సాధ్యమవుతుందని చెప్పవచ్చు ఈనెల 4వ తేదీన జరగబోయే పొట్టి శ్రీరాములు విగ్రహ ఆవిష్కరణకు ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి తో పాటు పలువురు ప్రముఖులు ముఖ్య అతిథులుగా హాజరవుతున్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం అభివృద్ధికి మారుపేరు గా నిలిచిన శ్రీశైలం నియోజకవర్గం లో పొట్టి శ్రీరాములు విగ్రహం ఏర్పాటు చేయడంలో కృషి చేసిన ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి కి ప్రజానీ రజానల మధ్యలో పెద్ద ఎత్తున ఆహ్వానం పలికేందుకు సిద్ధమవుతున్నట్లు సమాచారం

# గ్రామ పంచాయతీ కార్యాలయ నూతన భవనానికి శంకుస్థాపన



**బనగానపల్లె, మే 1, ప్రభాతవార్త:** పట్టణంలో గ్రామ పంచాయతీ కార్యాలయ నూతన భవన నిర్మాణానికి శంకుస్థాపన రోడ్ల భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి శుక్రవారం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ఏడాది కాలంలో భవన నిర్మాణాన్ని పూర్తి చేసి బనగానపల్లె ప్రజలకు అంకితం చేస్తామని తెలిపారు. పంచాయతీకి వచ్చే ప్రజలకు అన్ని సౌకర్యాలు అందేలా, ఉద్యోగులు సౌకర్యవంతమైన వాతావరణంలో పనిచేసేలా ఆధునిక వసతులతో భవనాన్ని నిర్మిస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ రాజ్ డిఇ నాగ శ్రీనివాసులు ఏఈ వెంకట రమణ గ్రామ పంచాయతీ సిబ్బంది టీడీపీ నాయకులు, కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# దేశ అభివృద్ధిలో కార్మికులు ప్రధాన స్థంభాలు



**కర్నూలు అర్బన్, మే 1, ప్రభాతవార్త :** సి క్యాంపు సర్కిల్ లో కార్మిక, కర్షక సోదరులందరికీ హృదయపూర్వక కార్మిక దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ వైసీపీ కర్నూలు జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే ఎస్వీ మోహన్ రెడ్డి జెండా ఆవిష్కరణ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, శ్రమ దోపిడికి వ్యతిరేకంగా కార్మిక లోకం సాగించిన దీర్ఘకాల పోరాట ఫలితంగా 8 గంటల పని హక్కు సాధించబడిన చారిత్రాత్మక రోజు మే డే అని పేర్కొన్నారు. సమాన హక్కులు, గౌరవప్రదమైన జీవితం కోసం కార్మికులు చేసిన త్యాగాలు చిరస్మరణీయమని తెలిపారు. దేశ అభివృద్ధిలో కార్మికులు, కర్షకులు ప్రధాన స్థంభాలని, వారి సంక్షేమం, హక్కుల పరిరక్షణ ప్రతి ప్రభుత్వ బాధ్యత అని స్పష్టం చేశారు. కార్మికులకు తగిన గౌరవం, భద్రత, సంక్షేమ పథకాలు అందేలా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు కార్మికులు పాల్గొన్నారు.

# సీసీ రోడ్డును ప్రారంభించిన ఎమ్మెల్యే



**మంత్రాలయం, మే 01, ప్రభాతవార్త;** మండల పరిధిలోని 52-బసాపురం గ్రామంలో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్డును ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి శుక్రవారం ప్రారంభించారు. ముందుగా వైసీపీ మండల అధ్యక్షులు భీంరెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించి రిబ్బన్ కత్తిరించి ఈ సీసీ రోడ్డును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలకు ఏవైనా సమస్యలు ఉంటే తమదృష్టికి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రాఘవరెడ్డి, గ్రామ ప్రజలు, నాయకులు పాల్గొన్నారు.

# తృప్తి క్యాంటిన్ అకస్మిక తనికీ

**: నాణ్యమైన అరోగ్యకరమైన అహారం అందించాలి**



**నంద్యాల, మే 1, ప్రభాతవార్తప్రతినిధి :** క్యాంటిన్‌లో నాన్యమైన అరోగ్యకరమైన అహారాన్ని అందించాలని జిల్లా కలెక్టరు రాజకుమారి నిర్వాహకులకు సూచించారు. కలెక్టరుకార్యాలయంఅవరణములో ఉన్న తృప్తిక్యాంటిన్ శుక్రవారము కలెక్టరు రాజకుమారి అకస్మికంగా తనికీ చేపట్టారుఈసందర్బముగా అమెక్యాంటిన్ పరిసరాలను పరిశీలించి వంట గది భోజనశాల నిల్వ గుదల పరిశుబ్రతపై ప్రత్యేక దృష్టి సారించారు. అహార పదార్థాలతయారీ విదానము వాడుతున్న ముడి సరుకుల నాన్యత నిల్వ విదానము వంటి అంశాలను వివరిముగా అడిగి తెలుసుకున్నారు. తృప్తి క్యాంటిన్‌లో పరిశుబ్రతను ఎట్టి పరిస్థితుల్లో రాజీ పడకుండా ఖచ్చితంగా పాటించాలని వినయోగదారులకు అందించే ప్రతి అహార పదార్థాము నాణత్యతో అరోగ్యాన్నికి మానీకరము కాని విదముగా ఉండేలా చర్యలు తీసుకోవిగలని సంబందిత సిబ్బంది వ్యక్తిగత పరిశుబ్రతను పాటించడము శుబ్రమైన నీటి వినియోగము సరైన నల్వ విదానాలు అనుసరించడము వంటి అంశాల్లో నిర్లక్ష్యం లేకుండా ఉండాలని సూచించారు. ప్రజలకు అందించే సేవల్లో నాన్యత పారదర్శకత పరిశుబ్రత అత్యంత ముఖ్యమని కలెక్టరు పేర్కొన్నారు.